# సూర్య

www.suryaa.com

వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా

శనివారం 23 నవంబర్ 2024 : పేజీలు 8


## తెల్లపాడులో పల్లెనిద్రలో పాల్గొన్న కలెక్టర్



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని తెల్లపాడు గ్రామ ప్రాథమి కోన్నత పాఠశాలలో శుక్రవారం సాయంత్రం పల్లె నిద్ర కార్యక్రమంలో కడప జిల్లా కలెక్టర్ చిరుకూరి శ్రీధర్ కలసపాడు మండలంలోని తెల్లపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమి కొన్నత పాఠశాల ఆవరణము నందు జరిగిన సమావేశం నందు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ శ్రీధర్‌ని మైదుకూరు డిఎస్పి రాజేంద్ర ప్రసాద్ ,రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్‌లు తాసిల్దార్ మధురవాణిలు కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కలసపాడు మండల తాసిల్దార్ కార్యాలయంను సందర్శించారు. అనంతరం దూలవారిపల్లెలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన హార్టికల్చర్ పండ్ల తోటలను సందర్శించి పరిశీలించారు. తెల్లపాడు తడుకు చెరువు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమును పరిశీలించారు. తెల్లపాడు గ్రామపంచాయతీ లోని దూలంవారిపల్లి దళిత వాడ వీధి రోడ్లు మురికి కాలువలను పరిశీలించారు. అనంతరం ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణంలో డ్వాక్రా సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ టిడిపి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ నాయకుడు సాధనకారి రంతు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు చెప్పినట్లు ప్రతి గ్రూపు సభ్యులకు పది లక్షల రూపాయలు వెలుగు గ్రూపులకు మంజూరుకు మరో 10 లక్షలు అదనంగా మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ డ్వాక్రా సంఘాలను సూచించారు. గతంలో రావలసిన వడ్డీ లేని రుణాలు స్వయం ఉపాధి వడ్డీ లేని రుణాలు వడ్డీ లేని రుణాలు చేతివృత్తులకు సంబంధించిన రుణాలు అందించార లేదా అన్న విషయం అడిగి తెలుసుకున్నారు. మండల స్థాయి అధికారులతో పాటు స్తానిక ప్రజల సమస్యల గురించి చర్చించి వినతులను స్వీకరించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు కాశి నాయన మండలం టిడిపి నాయకులు హీరో హెూండా రవికుమార్‌రెడ్డి కలసపాడు కాశినాయన పోరుమామిళ్ల టిడిపి నాయకులు కలసపాడు ఏ.ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ పోలీస్ సిబ్బంది తెల్లపాడు దూలంవారిపల్లె కొండపేట గ్రామాల ప్రజలు రైతులు పాల్గొన్నారు..

## అధిష్టానం అలా.... బిల్డప్ నాయకులిలా





భూములు కబ్జా చేస్తే కేసులు అంటున్న ప్రభుత్వం మాకు వర్తించవంటున్న భూ కబ్జాదారులు చర్యలు తీసుకునేందుకు అధికారులు వెనకడుగు అధికారులపై లోకల్ నాయకుల జులుం ప్రభుత్వ ప్రకటన డోంట్ కేర్ అంటున్న కొందరు తెలుగు తమ్ముళ్లు

**పైన చెప్పడం కింద తొక్కడం అంటే ఏంటో అర్థం అవుతుందా, ఒక్కసారి ప్రభుత్వం భూకబ్జాల పై చేస్తున్న ప్రకటనలు చూస్తే ఇట్టే అర్థమవుతుంది. కూటమి ప్రభుత్వ పెద్దగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తామని చెప్తుంటే, క్రింది స్థాయి క్యాడర్లో చాలామంది ఆ ప్రకటనలు మాకు వర్తించవు మేము అధికార పార్టీ నాయకులం, కార్యకర్తలం అంటూ ప్రభుత్వ భూములతో పాటు స్మశానాలను కూడా కబ్జా చేసేస్తున్నారు. మరి పైన అలా కింద ఇలా ఉంటే రాబోయే రోజుల్లో గెలుపు ఎలా అని పలువురు ప్రజలు చర్చించుకుంటున్నారు.**

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్‌బీ దున్నేవాడిదే భూమి అనే సామెతను నిజం చేస్తూ గతంలో వైసిపి ప్రభుత్వం, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో కబ్జారాయుళ్లు పెట్రేగి పోతున్నారు. అది ఎంతలా అంటే సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి వైసీపీ హయాంలో జరిగిన భూ బాగోతంపై చాలా సీరియస్ గా చర్యలు తీసుకునే సమయంలో ఆయన ప్రకటనలకు, ఆశయా లకు, చర్యలకు విలువ లేకుండా వైసీపీ వారి కంటే ఘోరంగా అధికారం వచ్చిన నాలుగు నెలల్లోనే ఏదో మునిగిపోయినట్లు ప్రభుత్వ భూములు ఎక్కడ కనిపిస్తే చాలు అక్కడ కంచి వేస్తున్నారు కొందరు తెలుగు తమ్ముళ్లు. ప్రభుత్వ భూములు పొందాలంటే భూ పంపిణీ ద్వారా నిబంధనల మేర పొందవచ్చు కానీ 4లో

## స్మశానం ఆక్రమిస్తే కేసులు లేవా?

- ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే నిద్రపోతున్నారా?
- పోస్టులు పెడితేనే అరెస్టు చేశారుగా మరి ఇప్పుడేమైంది?
- సంఘటన జరిగి వారం దాటుతున్న చర్యలు ఎక్కడ?
- నిందితులు ఎవరో తెలిసినా నిర్లక్ష్యానికి కారణం ఏమి?
- చర్యలు తీసుకోకుంటే తీవ్ర పరిణామాలు తప్పవు,

### టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కొరముట్ల శ్రీనివాసులు





పుల్లంపేట, మేజర్ న్యూస్‌బీ సోషల్ మీడియాలో పోస్టులు పెడితేనే రాత్రికి రాత్రి అరెస్టు చేసే పోలీసులు మరి స్మశానాన్ని ఆక్రమించి ప్రభుత్వం ఆస్తులను ధ్వంసం చేసిన వారిని సంఘటన జరిగి వారం రోజులు అవుతున్న ఎందుకు అరెస్టు చేయలేదని రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్యే, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కొరముట్ల శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పుల్లంపేట మండల కేంద్రంలో స్మశాన ప్రహరీ గోడను దుండగులు ధ్వంసం చేసిన ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ కార్యకర్తలు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారని అరెస్టు చేస్తున్నారని అయితే ఏకంగా స్మశానాన్ని ఆక్రమించి, ప్రభుత్వ నిధులతో నిర్మించిన ప్రహరీ గోడను ధ్వంసం చేసినా ఎందుకు ఇంకా చర్యలు తీసుకో లేదని ఆయన ప్రశ్నించారు. ధ్వంసం చేసింది ఎవరో, వాహనాలు ఎవరివో, ప్రోత్సహించింది ఎవరు స్పష్టంగా ప్రజలందరికీ తెలిసిన మరి అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని, హిందువుల స్మశాన వాటికపై దాడి జరిగిన మరి ఇప్పటివరకు నిందితులను ఎందుకు అరెస్టు చేయలేదని, హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఇక్కడ సంఘటన జరిగిన ఎందుకు వారిని అరెస్టు చేయలేదని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికే హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని, ఆఖరికి స్మశానాలను కూడా వదిలిపెట్టని పరిస్థితి ఏర్పడిందని ఇప్పటికైనా అధికారులు వెంటనే చర్యలు తీసుకుని నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తూతూ మంత్రపు సెక్షన్లతో నిందితులకు మద్దతు పలకకుండా కఠిన శిక్ష పడేలా చర్యలు తీయబడితే భవిష్యత్తులో మరొకరు ఇలాంటి ఘటనకు పాల్పడరని ఆయన తెలియజేశారు. సంఘటనా స్థలం నుండే రాజంపేట డిఎస్పి, సబ్ కలెక్టర్ ఫోన్ చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని లేదంటే ప్రజలతో కలిసి ఆందోళన చేయక తప్పదని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు వైకాపా మండల అధ్యక్షులు సయ్యద్ ముస్తాక్, రైల్వే కోడూరు వైస్ ఎంపీపీ ద్వజారెడ్డి, సీనియర్ నాయకులు రామనాథం, సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేయడం పుణ్య కార్యక్రమం

## ఎస్ఎంఎస్ ఆధ్వర్యంలో బిక్ష ఏర్పాటు



వేముల, మేజర్‌న్యూస్ : అయ్యప్ప స్వాములు 41 రోజు మండల దీక్ష పాటిస్తూ ప్రతినిత్యం అయ్యప్ప నామస్మరణతో ఎంతో నియమ నిష్ఠలతో భక్తి శ్రద్ధలతో మాల ధారణ ధరించిన అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం చేయడం ఒక పుణ్య కార్యక్రమము అని ఎస్ఎంఎస్ కంపెనీ సివిఓ ఖలీల్ సౌదాగర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం రాచకుంటపల్లె గ్రామంలో ఉన్నటువంటి అయ్యప్ప స్వాములకు మధ్యాహ్న బిక్ష ఎస్ఎంఎస్ కంపెనీ సీవిఓ ఖలీల్ సౌదాగర్ ఏర్పాటు చేశారు. వాటిలో భాగంగా రాచకుంటపల్లి గ్రామంలో కొలువైన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఖలీల్ సౌదాగర్ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాలను స్వయంగా వారి చేతుల మీదుగా అయ్యప్ప స్వాములకు వడ్డించారు .అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్తీకమాసంలో అయ్యప్ప స్వాములు కటోర దీక్ష పాటిస్తూ భగవన్ నామస్మరణలో ఉన్నటువంటి వారికి ఒక పూట భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషాన్ని కలిగిస్తోందని, ప్రతి ఒక్కరిలోనూ సేవ భావం నెలకొనే విధంగా అయ్యప్ప స్వామి దీవించాలని వేడుకోవడం జరుగుతుంది అని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎంఎస్ డిప్యూటీ జనరల్ మేనేజర్ - సురేష్ బాబు, అయ్యప్ప భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ లో ఉన్న ఇంటి నిర్మాణ పనులను త్వరగా చేయండి

## గృహ నిర్మాణ సంస్థ పిడి రాజారత్నం



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలో జేఎన్టీయూ కళాశాల వెనక భాగంలో మెగా లేఅవుట్‌లో నిర్మిస్తున్న గృహాలను వేగవంతంగా పూర్తి చేయాలని గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ రాజా రత్నం పేర్కొంటూ, మెగా లేఅవుట్ ను అణువణువు పరిశీలించారు.ఈ సందర్భంగా పత్రికాముఖంగా తెలియజేస్తూ హౌసింగ్ డిఈ రమణారెడ్డి, డిఇసి ఏజెన్సీ ప్రతినిధి శ్రీనివాస్ అడిగి ఫీల్డ్, ఆన్లైన్లలో ఇంటి నిర్మాణ దశలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ రాముడు, హౌసింగ్ సిబ్బంది. వార్డ్ ఎమినిటీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి పెండింగ్ బిల్లు లు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ హౌసింగ్ రామసురా రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్‌లు పాల్గొన్నారు.

## సామాన్య ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న బుక్కపట్నం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌ను విధుల నుంచి తొలగించాలి

జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: జమ్మలమడుగు నియోజకవర్గం కొండాపురం మండలం తాళ్ల ప్రొద్దుటూరు సబ్ పోస్ట్ ఆఫీస్ బుకపట్నం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న బుక్కపట్నం ప్రసాదరావు సామాన్య ప్రజలకు దొంగ మాటలు నమ్మబలికి, సామాన్య ప్రజల ను మోసం చేసి కొంత మొత్తం నగదును తీసుకొని ,దీన్నే బాల జీవ , రవి అనేటువంటి వ్యక్తుల యొక్క స్థిరాస్తులను డబ్బులను తీసుకొని. సమయానికి చెల్లించకపోగా వాయిదాల మీద వాయిదాలు వేస్తూ ఆర్థికంగా ఇబ్బందులు గురి చేస్తున్నట్లు దీన్నే బాలజీవ, యనమ చింతల రవి పేర్కొన్నారు. ఈ పరిస్థితుల నుండి తమకు ఆర్థికమైనటువంటి ఇబ్బందుల వల్ల తమ జీవితాలు అతలాకుతలమయ్యాయని వాపోయారు. తాము తాళ్ల పొద్దుటూరు పోలీస్ స్టేషన్ నందు బుక్కపట్నం ప్రసాదరావు పై ఫిర్యాదు చేసినప్పటికీ నవంబర్ పదో తారీకు కడతానని పోలీసుల యొక్క సూచనలను బేఖాతరు చేసి ఇంతవరకు చెల్లించలేదని, సామాన్యప్రజల మైన మాయొక్క జీవితాలతో చెలగాటమాడుతున్న బుక్కపట్నం ప్రసాదరావును సస్పెండ్ చేసి వెంటనే విధుల నుంచి తొలగించాలని కోరుతున్నామని తెలియజేశారు. దీనిపై తాము పోస్టల్ ఇన్స్పెక్టర్, సూపరింటెండెంట్ ను కలిసి వెంటనే మిర్యాల పత్రం అందజేస్తామని తెలియజేశారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## సబ్ యూనిట్ అధికారి:సిద్దయ్య



వేంపల్లి, మేజర్‌న్యూస్ : వేంపల్లి:తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వేంపల్లి లోని రాజారెడ్డి కాలనీ లో ఫ్రైడే - డ్రైడే సందర్భంగా ఇంటింటా ఫివర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో అబేట్ పిచికారి చేసి, ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతల సేకరించి వారానికి మూడు సార్లు ల్యాబ్‌కు అందజేయాలి అని ఎవ్వరికైనా మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికత్స అందించి మలేరియా వచ్చిన వ్యక్తి గ్రామములో ఫీవర్ సర్వే, లార్వా సర్వే చేసి గ్రామములోని ప్రజలందరికీ రక్తపరీక్షలు చేయడం జరుగుతుంది అని సిద్దయ్య అన్నారు. ఈ కార్యకమములో సి.హెచ్.ఓ. వెంకట రత్నం యం.పి.హెచ్.ఈ.ఓ బాబాఫకృద్దీన్, యం.ఎల్.హెచ్.పి. శంకరమ్మ, ఆరోగ్య కార్యకర్త శిరీష ఆశా కార్యకర్త తులసి పాల్గొన్నారు.

# మహిళను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



పోరంవవావింళ్ల, మేజర్‌న్యూస్ : వైయస్సార్ కడప జిల్లా శ్రీ అవధూత కాశినాయన మండలం చెన్నవరం పరిస రాల్లో కడప జిల్లా చాపాడు మండలం ఖాదర్‌పల్లెకు చెందిన కరీమున్నీసా అనే మహిళను అత్యాచారం చేసిన నింది తులను వెంటనే శిక్షించి కఠినమైన చర్య లు తీసుకోవాలని హ్యూమన్ రైట్స్, అం బేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు డిమాండ్ చేశా రు. నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకుని ముందు ముందు ఇలాం టి సంఘటనలు జరగకుండా కఠినమైన చట్టాన్ని ఉపయోగించి శిక్ష పడేలా చేయాలని ఆయన కోరారు. అలాగే హత్యకాబడిన కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి వారి కుటుంబానికి ఆదుకొని న్యాయపరంగా వారికి సహాయం చేసి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేసి ముద్దాయిలను చట్టపరంగా శిక్ష పడేలా చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేన రాష్ట్ర సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు ,జిల్లా కోఆర్డినేటర్ పుల్లూరు ఖాజావలి,జిల్లా కో కన్వీనర్ గంప శ్రీనివాసులు,బద్వేల్ కన్వీనర్ చాటకొండ సురేష్. బద్వేల్ కో కన్వీనర్ బొజ్జ రామలక్ష్మయ్య పాల్గొన్నారు.

# డైమండ్ జూబ్లీ ఉత్సవాలను విజయవంతం చేయండి

చింతకొమ్మదిన్నె. మేజర్‌న్యూస్ : అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం కడప జిల్లా శాఖ డైమండ్ జూబ్లీ సమావేశము 24 వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు యూటీఎఫ్ భవన్లో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు కడప జిల్లా అధ్యక్షులు కే.కొండయ్య జాతీయ ఉపాధ్యక్షులు పి చంద్రశేఖర్,శుక్రవారం నాడు కడప జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ కె. నాగరాజు, గిరిజన ఉద్యోగుల సంఘ వ్యవస్థాపకులు కొండయ్యని కలిసి సమావేశానికి హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమావేశానికి జాతీయ అధ్యక్షులు పి.వి .రమణ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ వివిధ జిల్లాల నుండి నాయకులు వస్తున్నారని, గిరిజన ఉద్యోగుల సమస్యల పైన చర్చిస్తారని అలాగే కడప జిల్లా నూతన కార్యవర్గం ఎన్నుకోబడుతుందని వారు తెలిపారు,ఈ కార్యక్రమంలో బాబు నాయక్ గంగాధర్ గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# 200 లీటర్ల నాటు సారా బెల్లం ఊట ధ్వంసం



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్: పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో కాలువ గట్టును నాటు సారా తయారికి సంబంధించి లీటర్ల బిల్డప్ బెల్టు ధ్వంసం చేసినట్లు టాస్క్ ఫోర్స్ సిఐ విశ్వనాథ్ రెడ్డి,పులివెందుల ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డిలు అన్నారు. శుక్రవారం వారు బ్రాహ్మణ పల్లె గ్రామపంచాయల ప్రాంతాల్లో సారా తయారైనట్లు సమాచారంతో దానం నిర్వహించారు. సరఫరా చేస్తున్న మల్లికార్జునరావు అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు పులివెందుల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారా తయారుచేసిన అమ్మిన రవాణా చేసిన చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీల్లో బాలికలు ప్రతిభ

## అభినందించిన ప్రిన్సిపల్ తులశమ్మ



రాజుపాళెం,మేజర్ న్యూస్: పులివెందులలో జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం జోనల్ క్రీడా పోటీల్లో పుణ్యక్షేత్రమైన వెల్లాల గురుకుల పాఠశాల బాలికలుమంచి ప్రతిభ కనబరిచారు శుక్రవారం పరుగు పందెం హై జంప్ లో మొదటి స్థానం సాధించిన బాలికలను ఆ కళాశాల ప్రిన్సిపల్ తులశమ్మ అభినందించారు వెల్లాల బాలికల గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న కె. అశ్విని 400,800,1500 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం, జూనియర్ విభాగంలో ఏడవ తరగతి విద్యన అభ్యసిస్తున్నఎస్. నాగవేణి హై జంప్‌లో ప్రథమ స్థానం సాధించి ట్రోఫీ మెడల్ ప్రశంసా పత్రాలను అందుకున్నారన్నారు. క్రీడలో మంచి ప్రతిభా కనబరిచిన బాలికలను గురుకుల పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రశంసలతో ముంచెత్తారు ఇలానే క్రీడా పోటీల్లో బాగా రాణించాలని తెలిపారు.

# రైతులకు అందుబాటులో అగ్రి ల్యాబ్

## జిల్లా వ్యవసాయ అధికారి ఏ నాగేశ్వరరావు, తిరుపతి డిడిఏ, మల్లికార్జున




కమలాపురం మేజర్ న్యూస్ : కమలాపురం నగర పరిధిలోని అగ్రి టెస్టింగ్ ల్యాబ్ నందు వైయస్సార్ జిల్లా, అన్నమయ్య జిల్లాలోని అగ్రి టెస్టింగ్ ల్యాబ్ వ్యవసాయ అధికారులకు వ్యవసాయ విస్తరణ అధికా రులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎ. నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు విత్తనాలు ఎరువుల పరీక్షలను ఉచితంగా చేయించుకోవచ్చని తెలియజేశారు. పరీక్షల ద్వారా నాణ్యమైన విత్తనాలు ఎరువులు రైతులు పంటలకు వినియోగించు కోవాలని తెలిపారు. రీజనల్ కోడింగ్ సెంటర్ తిరుపతి డిడిఏ, మల్లికా ర్జున, తాడిపత్రి ల్యాబ్ ఏవో కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఎరువులు విత్తనాల పరీక్షల ప్రాముఖ్యత గురించి వాటి ఆవశ్యకత గురించి దేశ రాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తులు తగ్గకుండా ఎప్పటికప్పుడు నివారించడానికి వీలవు తుంది అని తెలిపారు. కమలాపురం ఏడిఏ, ఏవీ నరసింహారెడ్డి మాట్లా డుతూ రైతులు అధిక దిగుబడులు సాధించడానికి విత్తనాలు మరియు ఎరు వులు నాణ్యత పరీక్షలు జాగ్రత్తగా నిర్వహించుకోవాలని తెలియజేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో కడప, అన్నమయ్య జిల్లాల్లో అగ్రి ల్యాబ్‌లలో పని చేస్తున్న వ్యవసాయ అధికారులు. వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మన్నను కలిసిన పోతుల సాయినాథ్




ములకలచెరువు, మేజర్‌న్యూస్: తంబళ్లపల్లె నియోజకవర్గం ములకలచెరువు మండలం సర్కిల్ ఆఫీస్ నందు కొత్తగా బాధ్యతలు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మన్న ను శుక్రవారంతంబళ్లపల్లె నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మన్నను పూలమాల, శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమములో ములకలచెరువు మండల అధ్యక్షుడు సురేంద్ర, మొలకలచెరువు మండల ఉపాధ్యక్షుడు మధుకర్, ములకలచెరువు ప్రధాన కార్యదర్శి సుదర్శన్, కార్యదర్శి కామాక్షి ఆంజనేయులు , ఆవుల శంకర, గూడుపల్లి చంద్రమోహన్, చోటు, అర్జున్, నాగేంద్ర, ఆరిప్పుల్ల మరియుఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని నలుగురికి గాయాలు

ములకలచెరువు, మేజర్‌న్యూస్ : ములకలచెరువు మండల పరిధి లోని ప్రధాన రహదారిలో ఉన్న ఇరానీ చాయ్ కేఫ్ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ప్రమాదానికి గురైన సంగతి గురువారం ఏడు గంటల సమయంలో ఇరానీ కేఫ్ యజమాని సురేష్ కుమార్ పోలీసులకు తెలియజేశారు. ఎస్సై గాయత్రి తమ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై గాయత్రి తెలిపిన మేరకు ప్రమాదానికి గురైన వ్యక్తులు సాయికుమార్, రవీంద్ర నాయక్, నాగేశ్వర బాబే నాయక్ తండ. మరొకరు అష్రాఫ్ ములకలచెరువుగా గుర్తించారు

## మాజీ కౌన్సిలర్ సుబ్బరామిరెడ్డి మృతి



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ రాజంపేట పట్టణం మున్నూరు చెందిన మాజీ కౌన్సిలర్ కట్టారు సుబ్బారామిరెడ్డి(లాయర్ సుబ్బరామిరెడ్డి) శుక్రవారం అనారోగ్యంతో హైదరాబాదులోని తన కుమార్తె పావని నివాసంలో మృతి చెందారు. లాయర్ సుబ్బరామిరెడ్డి గతంలో రాజంపేట సింగల్ విండో అధ్యక్షునిగా పనిచేశారు. ప్రముఖ న్యాయవాదిగా, కౌన్సిలర్ గా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించారు ఆయన అగస్మిక మరణంతో మన్నూరు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి లాయర్ సుబ్బరామిరెడ్డి మృతి చెందిన వార్త తెలిసిన వెంటనే పలు పార్టీలు నేతలు ఆయనకు సంతాపం ప్రకటించారు.

## మడికయ్యల శివాలయంలో 25న లక్ష బిల్వార్చన



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఈనెల 25న మండలంలోని చిప్పిలి పంచాయతీ నందు వెలసిన శ్రీయోగ భోగేశ్వర స్వామి ఆలయం (మడికయ్యల శివాలయం) నందు లక్ష బిల్వార్చన నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు విశ్వేశ్వర ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవిత్రమైన కార్తీక మాసంలో నాలుగో సోమవారమైన 25వతేదీ ఉదయం స్వామివారికి రుద్రాభిషేకం,రుద్ర హెూమం, లక్ష బిల్వార్చన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నా మన్నారు. ఎంతో ప్రసిద్ధిగాంచిన ఈ ఆలయంలో కార్తీక మాసంలో విశేష పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. కార్తీక మాసంలో మారేడు ఫలాలతో నిర్వహించే లక్ష బిల్వార్చన ఎంతో విశిష్టమైందని, అదేరోజున ఉదయం 6 గంటల నుండి కేదారగౌరీ నోములు ప్రారంభం అవుతాయని,లక్ష బిల్వార్చనలో పాల్గొనాలను కునే భక్తులు ఆలయంలో సంప్రదించాలన్నారు.

## రక్తదాన శిబిరం నిర్వహణ- భారీ స్పందన




పీలేరు మేజర్ న్యూస్ నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్ సి సి) 76వ స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకొని, పీలేరు సంజయ్ గాంధీ ప్రభుత్వ కళాశాల ఎన్‌సిసి యూనిట్ ఆధ్వర్యంలో కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి మరియు మదనపల్లె ప్రభుత్వ రక్త నిధి కేంద్రం సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి ప్రారంభించగా, ముఖ్య అతిథిగా పీలేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ యుగంధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా, డాక్టర్ సుధాకర్ రెడ్డి రక్తదానం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, అన్ని దానాల లో శ్రేష్టమైనది రక్తదానం అని పేర్కొన్నారు. రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి సంవత్సరం కళాశాల ఎన్ సిసి యూనిట్ ద్వారా రక్తదాన శిబిరం నిర్వహిం చడం ఆనందకరమని తెలిపారు. పీలేరు సర్కిల్ ఇన్స్పెక్టర్, శ్రీ యుగంధర్ మాట్లాడుతూ, యువతలో రక్తదానం మీద అవగాహన పెంపు చేయడం అత్యవసరమని, రక్తదానం గురించి ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందని అన్నారు. కనీసం ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం ద్వారా దేశంలో రక్త కొరత సమస్యను తీర్చవచ్చని పేర్కొన్నారు. రక్తదాన శిబిరాలు యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయని ప్రశంసించారు. ఈ రక్తదాన శిబిరంలోఎన్ సి సి, క్యాడర్డ్ లు మరియు ఇతర విద్యార్థులు కలిపి 46 యూనిట్లు రక్తం దానం చేశారు. కార్యక్రమంలో పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి మరియు మదనపల్లె రక్త కేంద్రం ప్రతినిధులు డాక్టర్ భార్గవ్, మునఫ్, సునీత, ఉమాశంకర్, అమరావతి పాల్గొన్నారు. కళాశాల వైపు నుండి, ఎన్ సి సి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ వెంకట రమణయ్య, వైస్ ప్రిన్సిపల్ శ్రీ శివరామ రెడ్డి, మరియు అధ్యాపకులు శ్రీమతి సంధ్య, దామోదర్ రాజు, సురేష్ పాల్గొన్నారు.

## కర్నూల్‌లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు హర్షనీయం

### మండల యువ నాయకుడు మదన్మోహన్



లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్ రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పా టు చేయడం పట్ల లక్కిరెడ్డిపల్లి మండల యువ నాయకుడు యనమల మదనమోహన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి మండిపల్లి రామప్రసాద్ రెడ్డి ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. రాష్ట్రంలో వెనక బడిన రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పా టు చేయడం వలన సుదూర ప్రాంతాలకు వెళ్ళకుండా న్యాయ సమస్యలు త్వరతగిన పరిష్కరించుకొని ప్రజలు సమస్యల నుంచి ఉపచమనం పొందవచ్చు అన్నారు. మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెనుకబడిన అన్నమయ్య జిల్లాను అభివృద్ధి చేయ డానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారని అందులో భాగంగా రాయచోటికి ఎన్‌సిసి యూనిట్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపారని ఎన్ సి సి యూనిట్ ఏర్పాటు వలన యువతలో నైతిక విలువలు క్రమశిక్షణతో కూడిన జీవన విధానం మెరుగువుతాయిని, నైపుణ్యాలు పెరుగుతాయని, క్రీడలు వలన మానసికంగానూ, శారీరకంగాను దృఢంగా తయారవుతారని విద్యా ర్థులు నైపుణ్యం పొందుతారని ,విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందించి యువత రానున్న రోజుల్లో దేశాభివృద్ధికి ద్రోహదపడుతారని మదనమోహన్ హర్షం వ్యక్తం చేశారు..

## రహదారి భద్రత పై అవగాహన సదస్సు



పీలేరు మేజర్‌న్యూస్ స్థానిక ఎం.జె.ఆర్ కళాశాల నందు రహదారి భద్రతపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించినట్లు పీలేరు ఎం.వి.ఐ విజయ్ కుమారి తెలిపారు. ఈ సందర్భంగా విజయ కుమారి మాట్లాడుతూ రహదారి భద్రత సూత్రాలను పాటించడం ప్రతి ఒక్కరి కర్తవ్య ధర్మమని తెలియజేశారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సవివరంగా చెప్పారు. అనంతరం పీలేరు ఎస్సై బాలకృష్ణ మాట్లా డుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు సంస్కారాన్ని మరియు రోడ్డు భద్రతపై అవగాహనను పెంచుకోవాలని సూచించారు. షీ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పి.వి.ఎస్ లక్ష్మి ప్రసంగిస్తూ రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు మెలకువతో పాటు మానసిక ప్రశాంతత కూడా అవసరమని అందుకు యోగ సహకరిస్తుందని తెలియజేశారు. రేగళ్ళు పి.హెచ్.సి. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కార్తీక్ కుమార్ ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతను పాటించాలని అలాగే అనుకోని విధంగా ఏదైనా ప్రమాదం జరిగితే ఫస్ట్ గోల్డ్ అవర్స్‌లో హాస్పిటల్లో చేర్పినట్లైతే వారి ప్రాణాన్ని కాపాడిన వారం అవుతామని అన్నారు. న్యాయ సలహాదారు డాక్టర్ రాయల సుధాకర్ రాయలు మాట్లాడుతూ వేగం కన్నా భద్రత ముఖ్యమని విద్యార్థులు తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని కోరారు. పీలేరు ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ బండ్ల కుమార్ మాట్లాడుతూవిద్యార్థులు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలియజేశారు. ఎమ్. జె. ఆర్. కళాశాల చైర్మన్ మాధవి లత తన ప్రసంగంలో ప్రతి ఒక్క విద్యార్థి పౌరులు తప్పనిసరిగా నిర్ణీత వయస్సు ఉన్న ప్పుడు ప్రభుత్వం ద్వారా పొందే డ్రైవింగ్ లైసెన్సులను తీసుకొని తమ ప్రయా ణాలను సాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంజెఆర్ కాలేజ్ ప్రిన్సిపాల్ మరియు బోధ నేతర సిబ్బంది,విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మిట్స్ కళాశాల అధ్యాపకురాలికి డాక్టరేట్ ప్రదానం



కురబలకోట, మేజర్‌న్యూస్ : మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల) నందు ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసరుగా పనిచేస్తున్న గుత్తి నాగ శ్వేతాకు కర్ణాటక రాష్ట్రంలోని బెళగావిలోని విశ్వేశ్వరయ్య టెక్నలాజికల్ యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పట్టా లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. (ఇంప్లీమెంటేషన్ అఫ్ ఎలిప్టిక్ కర్వ్ క్రిప్టోగ్రఫీ ఉసింగ్ ఫీల్డ్ ప్రోగ్రామబుల్ గేట్ అర్రే) చేసిన పరిశోధనకుగాను డాక్టరేటును అందించినట్లు ఆయన అన్నారు. గుత్తి నాగ శ్వేతాను కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

## న్యాయవాది కన్నన్ హత్యకు నిరసనగా పీలేరు న్యాయవాదుల నిరసన

పీలేరు మేజర్ న్యూస్ తమిళనాడు రాష్ట్రంలోని హెూసూరు కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్న కన్నన్ ను కోర్టు ఆవరణంలోనే ఆనందన్ అనే వ్యక్తి కొడవలితో అత్యంత దారుణంగా చంపిన సంఘటనను పురస్కరించుకొని పీలేరులోని న్యాయవాదులందరూ గురువారం శుక్రవారం నిరసన తెలుపుతూ విధులను బహిష్కరించామని బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ బీసీ పురుషోత్తం రెడ్డి ,ఎం నరసింహారెడ్డి శుక్రవారం తెలిపారు. కోర్టు ఆవరణంలోనే న్యాయవాదులకు రక్షణ లేదని దీనిని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టాన్ని తీసుకొని రావాలని వారు తెలిపారు.

# ది మదనపల్లె కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు నూతన కార్యవర్గం ఏకగ్రీవం

**- చైర్మనుగా మరోసారి నాదెళ్ల విద్యాసాగర్ ఎన్నిక**



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ది మదనపల్లె కో–ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ చైర్మనుగా నాదెళ్ల విద్యాసాగర్ తోపాటు ఆయన ప్యానెల్ 12 మంది డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కేవలం ఒక ప్యానెల్ మాత్రమే నామినేషన్లు దాఖలు చేయడంతో అందరినీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిణి ప్రకటించారు.దీంతో నాదెళ్ల విద్యాసాగర్ తోపాటు 12 మంది డైరెక్టర్లు భాస్కర్ కుమార్,సోమశేఖర్,ముక్తియార్ ఖాన్,శ్రీకాంత్,శివ,పసుపు రవి,జోళపాళ్యం దేవేంద్ర (చిన్ని), సర్దార్,ఆర్.భాస్కర్,క్రిష్ణమూర్తి,నిరంజన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా టౌన్ బ్యాంకు నూతన చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,డైరెక్టర్లు ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఏకగ్రీవానికి సహకరించిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. నాదెళ్ల విద్యాసాగర్ మాట్లాడుతూ బ్యాంక్ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్.జె.వెంకటేష్, రామకృష్ణ ఆచారి, వేణుగోపాల్, ప్రశాంత్, కృష్ణమూర్తి,షంషీర్, నాగూర్‌వలి, కృష్ణ, గురు నాథ్ యాదవ్, స్వామి, శివన్న, శ్రీనివాసులు, సర్పంచ్ ప్రభాకర్ పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతల తవ్వకంపై విద్యార్థుల ఇంటింటి సర్వే

**ప్రతిభ చూపిన విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ**



సంబేపల్లి, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణకు వ్యర్థ పదార్థాల సక్రమ నిర్వహణ, ఇంకుడు గుంతల తవ్వకం ఎంతైనా అవసరమని ప్రధానోపాధ్యా యులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యులు మాట్లాడుతూ ఏకలవ్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వ్యర్థ పదార్థాల నిర్వహణ, ఇంకుడు గుంతల తవ్వకం పై పాఠశాల విద్యార్థులు ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సర్వేలో పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థు లకు వారు విలువైన క్రీడా, విద్యాసంబంధ బహుమతులు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య ఫౌండేషన్ ప్రతినిధి లక్ష్మయ్య, పాఠశాల కోఆర్డి నేటర్ రెడ్డి శేఖర్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, విజయ భాస్కర్, దేవ ప్రసాద్ రెడ్డి, రామయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తపాలా ఖాతాలకు అనూహ్య స్పందన

పీలేరు మేజర్ న్యూస్ పీలేరు తపాలా శాఖ సర్కిల్ పరిధిలో 25వేల ఎనిమిది వందల రెండు ఖాతాలు నిరుపయోగంగా ఉన్నాయని. గతంలో ఈ ఖాతాదారులు లావాదేవీలు జరుపుకుని వాటిని రద్దు చేసుకొని వివిధ బ్యాంకులలో ఖాతాలు ప్రారంభించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తపాలా శాఖ సంయుక్తంగా వీటిని తిరిగి ప్రారంభించుటకు చర్యలు తీసుకుంటున్నదని ఆ శాఖ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ శుక్రవారం తెలిపారు. ఈనెల ఆరవ తేదీ నుండి 30 తేదీ వరకు ఖాతాల పునరుద్ధరణ ప్రారంభించామని ఈ పోస్టల్ పరిధిలో 8 సబ్ పోస్ట్ ఆఫీస్ పీలేరు, గ్యారంపల్లి రొంపిచెర్ల, కల్లూరు, దామలచెరువు, భాకరాపేట , 68 బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లో ఉన్నాయని 200 రూపాయలు చెల్లింపుతో ఖాతాలను ప్రారంభించామని ఇంతవరకు 7000 మంది ఖాతాలను తెరిచారని, మొత్తం 25 వేల ఖాతాలను తెరుచుటకు ఇక్కడ ప్రభుత్వ అనుమతి ఇచ్చిందని ఆయన తెలిపారు. ఈ ఖాతాలు తెరవడానికి 18 సంవత్సరాలు పైబడి 65 సంవత్సరాల లోబడి వయసు కలిగి ఉండాలని. ఖాతాలు తెరవడం వల్ల రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ద్వారా అనేక సంక్షేమ పథకాలు ద్వారా వచ్చే డబ్బును ఈ ఖాతాలలో జమవుతుందని ఆయన తెలిపారు. ఖాతాదారుల్లో ఎవరైనా చనిపోతే వారి నామినీకి ఇన్సూరెన్స్ కింద పది లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని, పాత ఖాతాదారులే కాకుండా కొత్త ఖాతాదారులను కూడా చేర్పించుకొను చున్నామని వినోద్ కుమార్ తెలిపారు.



# రాజంపేట జనసేనలోకి భారీ చేరికలు



రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ రాజంపేట మున్సిపాలిటీ పరిధి లో 13వార్డ్ లోని కొనిశెట్టి రెడ్డయ్య ఆధ్వర్యంలో జనసేనలోకి యువకులు భారీ ఎత్తున చేరారు. జనసేన పార్టీ సమన్వయకర్త ఎల్లటూరి శ్రీనివాసరాజు తన కార్యాలయంలో జనసేన పార్టీలోకి చేరిన వీరందరినీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎల్లటూరి శ్రీనివాసరాజు మాట్లా డుతూ జనసేన పార్టీపై నమ్మకంతో ఎంతమంది తమ పార్టీలో చేరడం తమకెంతో ఆనందంగా ఉందని చేరిన ప్రతి ఒక్కరు జనసేన పార్టీ సిద్ధాం తాలను పాటిస్తూ ప్రజల్లో జనసేన పార్టీపై నమ్మకం పెంచాలన్నారు. తదనం తరం రెడ్డయ్య మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదర్శవంతమైన పరిపాలన విధానం శ్రీనివాస రాజు నాయకత్వం మీద ప్రజలకు ఉన్న అభిమానం నమ్మకమే కాకుండా విద్యావంతులు పదవుల కోసం కాకుండా ప్రజలకు అండగా నిలబడే విధానం అన్ని గత కొన్ని రోజులుగా చూసి వీరిపై నమ్మకంతో ప్రజలకు సేవ చేయాలన్న దృక్పథంతో పార్టీలో చేరడం జరిగిందన్నారు. రాజంపేట మున్సిపాలిటీ అనేక సమస్యలు ఉన్నాయని వాటిని జనసేన తరపున పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు యల్లటూరి శివరామరాజు, గుణకల చిన్న, అడపాల ప్రసాద్, యుగంధర్, ఊటుకూరు గ్రామానికి చెందిన పెడకాల సుధాకర్, పివిఆర్ కుమార్, భువనగిరి పల్లి జనసైనికులు చెరుకూరి మోహన్ కృష్ణ, మరియు జనసేన పార్టీ నాయకులు, జన సైనికులు పాల్గొన్నారు.

# కేకే చౌదరికి స్వాగతం పలికిన వెంకటేష్ నాయుడు



పుల్లంపేట, మేజర్ న్యూస్ రాష్ట్ర ఖాది, గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కేకే చౌదరికి రేణిగుంట ఎయిర్పోర్టులో అన్నమయ్య జిల్లా టిడిపి రైతు సంఘం విభాగ ఉపాధ్యక్షులు వెంకటేష్ నాయుడు స్వాగతం పలికారు. చైర్మన్ గా ఎన్నికైన తర్వాత మొట్టమొదటిసారి రైల్వే కోడూరుకు విచ్చేస్తున్న సందర్భంగా కేకే చౌదరి కి రేణిగుంట ఎయిర్ పోర్ట్ లో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా వెంకటేష్ నాయుడు మాట్లాడుతూ తమకు ఎంతో ఆప్తుడు, సోదర సమానుడైన కేకే చౌదరికి రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవి రావడం ఎంతో ఆనందంగా ఉందని, భవిష్యత్తులో మరింత గొప్ప స్థాయికి ఎదగాలని, పార్టీ బలోపేతానికి, కార్యకర్తల అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడ్పడాలని ఆయన ఆకాంక్షించారు.

# ఉచిత ఇసుక విధానంపై కూలీలకు ఉపాధి



సిద్ధవటం మేజర్ న్యూస్ మండల పరిధిలోని పెన్నా పరివాహ ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గృహ నిర్మాణాలు నిర్మించుకునే వారికి ఉచిత ఇసుక విధానం వల్ల కూలీలకు ఉపాధి కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఇసుక కూలీలు ధన్యవాదాలు తెలిపారు గత ప్రభుత్వం లో జెసిబి యంత్రాలు పెట్టి కూలీలకు ఉపాధి లేకుండా చేశారని కూలీలు వాపోయారు కూటమి ప్రభుత్వంలో ఉచిత ఇసుక విధానం వల్ల వందలాది కుటుంబాలకు జీవనోపాధి లభించిందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు.

# అధిష్టానం అలా...

(మొదటి పేజీ తరువాయి)

చనిపోయిన వారిని పూడ్చుకునే స్మశానాలను కూడా తమ ప్రభుత్వం వచ్చింది ఏం చేస్తారో చేసుకోండి అంటూ ధ్వంసం చేస్తూ ఆక్రమిం చేందుకు ప్రయత్నిస్తున్నారంటే పరిస్థితి ఏంటో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. భారీ మెజార్టీతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు కావలసిన వసతులు కల్పించాలని, వారిని అభివృద్ధి పథంలో నడపాలని ప్రభుత్వం ఆలోచిస్తుంటే, క్రింది స్థాయిలో ఉన్న నాయకులు మాత్రం తాము చాలా కోల్పోయాం. భూములు కబ్జా చేస్తేనే తమ కోలుకుంటాం, కాబట్టి తమ ప్రభుత్వంలో ప్రభుత్వ భూములు కబ్జా చేసుకుని సొమ్ము చేసుకుంటామంటూ బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. దీనిని అరికట్టవలసిన నియోజకవర్గ నాయకులు కూడా చోద్యం చూస్తూ ఉత్సవ విగ్రహాల ఉంటున్నారు కానీ, ఇటు వంటి చర్యలను ఏమాత్రం నిరోధించడం లేదు. మరి ప్రభుత్వ భూములు ఎవడబ్బడి సొత్తని ఆక్రమించుకుంటూ ముందుకెళ్తున్నారో తెలియదు కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ఇది తమ ప్రభుత్వం మా ఇష్టం వచ్చినట్లు చేస్తాం అని ఎక్కడ మాట్లాడకుండా ప్రజలకు సేవ చేయాలి, తిరిగి 2029లో భారీ మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ఆచితూచి వ్యవహ రిస్తుంటే, వైసీపీ ప్రభుత్వంలో ఎప్పుడూ బయటికి రాని, ఎక్కడ కనిపించని కొందరు బిల్డప్ నాయకులు మాత్రం ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పొడుస్తూ ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు. మరి వైసీపీ ప్రభుత్వంలో కూడా క్రింది స్థాయిలో జరుగుతున్న అవకతవకలను గుర్తించక భారీ మూల్యం చెల్లించుకున్నట్లే కూటమి ప్రభుత్వం కూడా కొందరు బిల్డప్ నాయకులు చేస్తున్న పనులను గుర్తించకపోతే 2029 లో మాత్రం 2024లో వైసీపీకి పట్టిన గతే పడుతుందని పలువురు ప్రజలు తెలియజేస్తున్నారు.

**పుల్లంపేట, పెనగలూరు లో ఏం జరుగుతుందో?**

రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పుల్లంపేట మండల కేంద్రంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన హిందూ స్మశాన వాటిక ప్రహరీ గోడ ను ధ్వంసం చేశారు. అయితే ఈ ఘటనపై బిజెపి, కాంగ్రెస్, వైసిపి నాయకులు ఘటనా స్థలానికి వచ్చి నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మరి స్థానిక టిడిపి నాయకులు కానీ నియోజకవర్గ నాయకులు గానీ ఈ విషయాన్ని పట్టించుకోకపోవడం చూస్తుంటే మరి ఈ ఘటనకు పాల్పడింది ఎవరో అర్థమ వుతుందని పలువురు ప్రజలు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. అలాగే పెనగలూరు మండలంలో అనేక సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ కి సేవలు అందిస్తున్న ఒక ముస్లిం మైనార్టీ నాయకుడు ప్రభుత్వం ఈద్గా మసీదు నిర్మాణా నికి ఇచ్చిన స్థలంలో దాతల సాయంతో మసీదు నిర్మించేందుకు ముందుకు వస్తే దానిని కొందరు అడ్డుకున్నారు. అయితే పోయిన ఎన్నికల్లో టిడిపి తరపున ఏజెంట్గా కూర్చున్న సదరు టిడిపి నాయకులు పై కేసు నమోదు చేయడం చూస్తుంటే ఇదెక్కడి పరిస్థితి రా బాబు అంటూ పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే టిడిపి నాయకుడు చేపడుతున్న మసీదు నిర్మాణాన్ని అడ్డుకున్నది వైసీపీకి ఏజెంట్గా కూర్చున్న నాయకుడు. మరి ఇక్కడ తప్పు లేక పోయినా వైసిపి నాయకులకి మద్దతుగా టిడిపి నాయకులపై కేసులు ఎందుకు నమోదు అయ్యాయో అర్థం కాని పరిస్థితి. మొత్తానికి ఒక్క రైల్వే కోడూరే కాకుండా అన్ని నియోజకవర్గాలలో క్రింది స్థాయిలో పరిస్థితి కొందరి వ్యక్తుల వల్ల చేయి దాటే లా కనిపిస్తుంది.మరి అధిష్టానం క్రింది స్థాయిలో జరుగుతున్న పరిస్థితిని గమనించి చక్కదిద్దుతుందో లేక నిర్లక్ష్యంగా ముందుకు వెళ్లి ఇబ్బం దులు ఎదుర్కొంటుందేమోనని నిజమైన తెలుగు తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి మొన్నటి వరకు వైసిపికి వంత పాడిన నాయకులే నేడు టిడిపిలోకి వచ్చి టిడిపిని పుట్ట మునిగేలా చేసేందుకు బాగానే ప్రయ త్నాలు చేస్తున్నారు. చూడాలి వలస నాయకుల దెబ్బకు ఏం జరుగుతుందో.

# బొమ్మన ఫౌండేషన్ సేవలు అభినందనీయం..!

## హాస్టల్ విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ...

బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సి 2 బాలుర వసతి గృహంలో రెండు రోజుల కిందట బొమ్మన ఫౌండేషన్ అధినేత కడప బిజెపి పార్లమెంటరీ కన్వీనర్ బొమ్మనా సుబ్బరాయుడు హాస్టలోను సందర్శించి విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉన్నాయా అడిగాక విద్యార్థులు చలికాలం కావడంతో దుప్పట్లు లేక అవస్థలకు గురవుతున్నామని పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు ముందు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన ఆయన శుక్రవారం ఎస్సీహాస్టల్-2 విద్యార్థులకు బొమ్మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ పంపిణీ చేశారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్నది శీతాకాలం కావడంతో రాత్రి వేళలో విద్యార్థులు చలికి తట్టుకోలేక తీవ్ర అవస్థలకు గురికాకుండా వారి ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశామన్నారు. ప్రస్తుతం వాతావరణ మార్పుల వల్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు అవసరమయ్యే సామాగ్రిని ఉన్నత అధికారులకు తెలియజేసి వారికి ఎలాంటి అనారోగ్య సమస్యలు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని హాస్టల్ అధికారులకు తెలిపారు. నిరుపేదలైన విద్యార్థులకువారి అవసరాలను గుర్తించి బొమ్మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బొమ్మన సుబ్బరాయుడు దుప్పట్లుపంపిణీ చేయడం ఆనందముగా ఉందని పలువురు విద్యా



ర్థులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు విద్యను కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే మీకు ఎలాంటి సమస్యలు తలెత్తినా మా దృష్టి కి తీసుకొనివస్తే ఆ సమస్యను పరిష్కరించేందుకు నా సాయి శక్తుల కృషి చేస్తానని కడప బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు విద్యార్థులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న నిరుపేదలైన విద్యార్థుల సమస్యలు వారి దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరించడం చాలా సంతోషకరమని అభినందనలు తెలిపారు.

# వీధి విక్రయదారులకు రుణాల మంజూరు



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : నగర పంచాయతీ నందు స్వానిధి భీ - స్వాభీమన్ భీ - పక్వాడో కార్యక్రమం శుక్రవారం స్టేట్ బ్యాంకు నందు 18 మంది వీధి విక్రయాదారులకు ఒక్కొక్కరికి 50వేల రూపాయల చొప్పున రుణం మంజూరు చేశామని బ్యాంకు మేనేజర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ మేనేజర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ఎస్‌బిఐ పాయ్ మరియు అటల్ పెన్షన్ యోజన బీమా పథకాల గురించి తెలపడం జరిగినది. అలాగే స్వయం సిద్ధ పథకం ద్వారా స్వయం సహాయక సంఘ సభ్యురాలు ఏదైనా వ్యాపారం చేస్తున్నట్లయితే యూనిట్ ను బట్టి లక్ష రూపాయల నుండి ఐదు లక్షల వరకు రుణాలు మంజూరు చేయబడతాయని తెలియజేశారు. అలాగే ఇంటర్నెట్ బ్యాంకింగ్, క్యూఆర్ కోడ్ ద్వారా పేమెంట్ ఎలా చేయాలి అలాగే డిజిటల్ ట్రాన్సాక్షన్ గురించి క్లుప్తంగా తెలియజేశారు. ఈ కార్యకరమం లో వీధివిక్రయదారులు, మెప్మా సిబ్బంది, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారులు.. ప్రాథమిక విధులను విస్మరించ కూడదు

## జేసీ అదితి సింగ్ తోకలిసి రెవెన్యూ ఆర్డీవోలు, తహశీలర్లతో కలెక్టర్ సమీక్ష

కడప కలెక్టరేట్, మేజర్‌న్యూస్: రెవెన్యూ రికార్డుల నిర్వహణ, ప్రభుత్వ భూముల కేటాయింపు విషయంలో ప్రాథమిక విధులను విస్మయించకుండా ఎస్.ఓ.పి. ప్రకారం బాధ్యతలను నిర్వహించాలని కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో జేసీ అదితి సింగ్ డిఆర్వో విశ్వేశ్వర్ నాయుడులతో కలిసి ఆర్డీవోలు, మండల తహశీల్దార్లతో భూముల రీ సర్వే, భూ రికార్డుల స్వచ్ఛీకరణ, ఫ్రీ హోల్డ్ ల్యాండ్స్, భూసేకరణ రెవెన్యూ శాఖలో పెండింగ్ అంశాలు తదితరాలపై జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి అందాల్సిన ప్రతి పౌర సేవలు ప్రజలకు సంతృప్త స్థాయిలో అందాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాలన్నారు. డిసెంబర్ 1వ తేదీ నుండి ప్రతి రెవెన్యూ కార్యాలయంలో ఈ-ఆఫీస్ నిర్వహణ పక్కగా జరగాలనిసూచించారు. ప్రధానంగా.. రెవెన్యూ శాఖలో ఎక్కడా కూడా పెండింగ్ పెండింగ్ అంశాలు కనిపించకూడదని డివిజనల్, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. భూ రికార్డుల స్వచ్ఛీకరణ, మ్యుటేషన్స్, ఆర్ఓఆర్, ఎంక్రోచ్ మెంట్, వెబ్ ల్యాండింగ్, రీసర్వే ప్రక్రియలో అన్ని పనులను రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు, మండల తహశీల్దార్లు క్షేత్ర స్థాయిలో నిర్దేశిత లక్ష్యం మేరకు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ కార్యాలయాల్లో విఆర్వో స్థాయి నుండి డిఆర్వో స్థాయి వరకు... ప్రతి అంశాన్ని ఫైల్ రికార్డ్ నిర్వహణ ఖచ్చితంగా చేపట్టాలన్నారు.



కార్యాలయాల్లో ఏ అధికారి మారినా రికార్డుల నిర్వహణ మాత్రం మారకూడదన్నారు. ఎక్కడయినా రికార్డులు లేవనే సమాధానం వస్తే.. శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. మండల స్థాయిలో ప్రతి గ్రామానికి సంబంధించి భౌగోళిక, సామాజిక అంశాలపై తహశీల్దార్లు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు జాన్ ఇర్విన్ (కడప), సాయిశ్రీ (జమ్మలమడుగు), భానుశ్రీ (పులివెందుల), చంద్ర మోహన్ (బద్వేలు), సర్వే ల్యాండ్స్ ఎడి మురళీక్రిష్ణ, సెక్షన్ ఆఫీసర్లు, మండల తహశీల్దార్లు, నియోజకవర్గాల ప్రత్యేకాధికారులు , సూపరింటెండెంట్లు తదితరులు హాజరయ్యారు.

# ఇద్దరు అధ్యాపకులకు మెమోలు జారీ

## ప్రిన్సిపల్ తులసమ్మ

కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురంలోని డా. బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న పరిణామాలకు సంబంధించి బాధ్యులైన ఇద్దరు అధ్యాపకులకు మెమోలు జారీ చేసినట్లు ప్రిన్సిపల్ తులశమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజులుగా పత్రికల్లో వస్తున్న కథనాలకు స్పందనగా తాను ఈ విషయాలను వెల్లడిస్తున్నానని ఆమె అందులో పేర్కొన్నారు. తమ కళాశాలలో జరుగుతున్న విషయాలపై ఉన్నతాధికారులకు సమాచారం ఎప్పటికప్పుడు నివేదిస్తున్నాని తెలిపారు. ఉన్నతాధికారుల సూచన మేరకు ఘటనలకు కారణమైన ఇద్దరు అధ్యాపకులరాళ్ల మెమోలు జారీ. చేశామని, తాను విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్నానని. ఉన్నతాధికారుల నిర్ణయాలకు అనుగుణంగా నడుచుకుంటానని ఆమె తెలిపారు.

# తహశీల్దారు ఆధ్వర్యంలో ఓటరు నమోదు అవగాహన కార్యక్రమం



కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం నగర పరిధిలోని సి ఎస్ ఎస్ ఆర్, ఎస్ఆర్ ఆర్ ఎం డిగ్రీ, పీజీ కళాశాలలో తహశీల్దారు, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఓటరు నమోదు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ కె. ఎం.అహల్య విద్యార్థులను ఉద్దేశించి 17 సంవత్సరాలు నిండిన వారు ఎవరైనా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని, 18 సంవత్సరాలు నిండిన తర్వాత వారు ఓటు వేయడానికి అర్హతను పొందుతారని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం సంవత్సరంలో నాలుగు విడతలుగా ఓటరుగా నమోదు చేసుకునే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. కేంద్ర ఎన్నికల ఎన్నికల సంఘం కొత్తగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని 17 సంవత్సరాల నుండి వారు ఓటరుగా నమోదు చేసుకోవచ్చని కానీ ఓటరుగా మాత్రం 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే కొనసాగుతారని ఎన్నికల సీనియర్ అధికారి డి ,నాగన్న తెలియజేశారు. విద్యార్థులు ఓటరుగా నమోదు చేసుకునేటప్పుడు ఏదైనా సందేహం వస్తే ఎన్నికల సాంకేతిక నిపుణులు వై జి దామోదర్ రెడ్డిని కలవచ్చని తెలియజేశారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వినోద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ తహసిల్దార్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఎం. లక్ష్మయ్య, సి. అయ్యవార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# పలు ప్రాంతాలను పరిశీలించిన కడప కమిషనర్

కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :కడప నగరంలో శుక్రవారం కమిషనర్ ఎన్ మనోజ్ రెడ్డి లింగంపల్లి, బండి కనుమ మరియు ప్రాంతాలను ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. అందులో భాగంగా కడప నగర్ ప్రజలకు నీటి సరఫరా నందు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతిరోజు నీటి సరఫరా చేయుటకు తీసుకోవాల్సిన ప్రణాళికలను సిద్ధం చేయవలసిందిగా అధికారులకు ఆదేశించారు. లింగంపల్లి వద్ద నుండి వచ్చు నీరు బండి కనుమ వద్ద నుండి నగరానికి వచ్చేది నీటి యొక్క ప్రక్రియ వివరాలను తెలుసుకున్నారు అనంతరం హెడ్ వాటర్ వరల్డ్ నగరానికి వచ్చి చేరు నీటి ప్రవాహ ప్రక్రియలను పరిశీలించారు. ముఖ్యమైన నీటి సరఫరా పైప్ లైన్ నందు ఉన్నటువంటి మరమత్తులను దక్షిణమే చేయించు విధంగా చర్యలు తీసుకోవాలని నగరానికి హెడ్ బార్డర్ వర్క్స్ వద్ద నుండి వచ్చు మీరు ఎక్కడ కూడా వృధా అవ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఇది బాగా అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా లింగంపల్లి వాటర్ ఫాల్స్ నందు నిర్మిస్తున్నటువంటి నీటి ఫిల్టర్లు మరియు పంపింగ్ ట్యాంకుల యొక్క పనులను పరిశీలించారు. పల్లి నందు కావాల్సినటువంటి మోటార్లను తక్షణమే కొనుగోలు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచించారు లింగంపల్లి వాటర్ బాల్స్ నందు పనిచేయుచున్నటువంటి ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది యొక్క వివరాలను తెలుసుకొని వీధిలో నందు ఎటువంటి జాబియం ఉండరాదని నగరానికి నీరు ఇచ్చు ప్రక్రియ నందు ఎటువంటి జాప్యం ఉండరాదని ఆదేశించారు. బండి కనుగొనొద్దు నీటి ప్రవాహం కొరకు ఆమని ఇచ్చినటువంటి స్కాడ ప్రక్రియలను పరిశీలించారు. అనంతరం గండి వాటర్ వర్క్స్ నందు ఉన్నటువంటి బావులను పరిశీలించి గతంలో ఏర్పడుతున్నటువంటి ఇబ్బందులు ఇక పై ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని నీటి ప్రవాహం పూర్తిస్థాయిలో నగరానికి చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. పలు బావుల నందు మోటర్ల మరమ్మత్తులను చేయించి విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచించారు. కడప నగర్ ప్రజలకు ప్రతిరోజు నీటి సరఫరా అందుచేయుటకు చేయవలసిన ప్రణాళికలు సిద్ధం చేసి కమిషనర్ గారి దృష్టికి తీసుకురావాల్సిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ ఎం మనోజ్ రెడ్డి, సూపర్డెంట్ ఇంజనీర్ చెన్నకేశవరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణస్వామి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, అసిస్టెంట్ ఇంజనీర్ అంజలి కుమార్ నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మహిళ హత్య అమానుషం

**మృతిపై రాజకీయాలు తగదని హితవు**
**బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ**
**టీడీపీ బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి, బొజ్జన రోషన్న, మాజీ ఎమ్మెల్యే కొనిరెడ్డి విజయమ్మ**

కాశీనాయన, మేజర్‌న్యూస్: అవధూత కాశీనాయన మండలం చెన్నవరం పరిసరాల్లో గుర్తు తెలియని మహిళ హత్య ఘటనపై టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జన రోషన్న, మాజీ ఎమ్మెల్యే కొనిరెడ్డి విజయమ్మ స్పందించారు. మహిళపై పాశవికంగా దాడి చేసి, హత్య చేయడం అమానుషమని ఖండించారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. దీనిపై రాజకీయాలు చేయడం తగదని హితవు పలికారు. వైసీపీ ప్రభుత్వంలో నిందితులంతా ఆ పార్టీ నాయకులు, ఎమ్మెల్యే, ఎంపీలే అని ఎద్దేవా చేశారు. మృతురాలు ప్రొద్దుటూరు నియోజకవర్గానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించగా.. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మహిళా రక్షణకు సీఎం చంద్రబాబునాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## మైదుకూరు ఆర్టీసి సిబ్బందికి కృతజ్ఞతలు



మైదుకూరు, మేజర్‌న్యూస్: మైదుకూరు ఆర్టీసి డిపో నుండి 21వ తేదీ నంద్యాల నుండి తిరు పతి వెళ్లే బస్సు సర్వీసు నెం9450 బస్సులో ప్రయాణిస్తున్న సమయం తో మార్గ మధ్యలో మైదుకూరు డిపో నందు దిగి అనంతరం బస్సు ఎక్కా మని ఆళ్ళగడ్డ సమీపంలో మా వెం టఉన్న బ్యాగును మైదుకూరు డిపో లో మరిచిపోయామని, వెంటేనే కండెక్టర్‌కు తెలియపరచగా వారు వెంటనే మైదుకూరు డిపోకు ఫోన్ చేసి విషయం తెలుపుగా వారి బ్యాగును భద్రపరి చారు. 22వ తేదీ ఉదయం జనరల్ ఎడిసి యం. లక్ష్మయ్య కలవగా స్థానిక హెడ్‌కానిస్టేబుల్ సమక్షంలో తమకు అప్పగించారని పి. పెద్దఓబులు తెలిపారు. మా బ్యాగులో అప్పో సెల్ తదితర వస్తువులున్నాయని. మా బ్యాగు మాకు అప్పగించిన మైదుకూరు డిపో సిబ్బందికి ధన్యవాదములు తెలిపారు.

## రాష్ట్రయ గోకుల్ మిషన్ ద్వారా ఉచిత గర్భకోశ వ్యాధులపై చికిత్స శిబిరం



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు లో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో పశు వైద్య శిబిరాలు నిర్వహించడం ఎంతో మేలు చేకూరుతుందని వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కలసపాడు నందు పశు వైద్యశాల ఆవరణంలో స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ ఏ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నందు ముఖ్యఅతిథిగా పాల్గొన్న పశు వైద్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను చైతన్య వంతం చేసి పశు సంపద విస్తృతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారుల పై ఉందని తెలిపారు. ఈ పశు పోషకులకు సంబంధిత మందులు కావలసిన అన్ని రకాల పశువుల వ్యాధుల నివారణకు అవసరమైన సమాచారాన్ని రైతులకు తెలియ జేయడం జరిగింది. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని రైతులు పశు సంపద విస్తృతం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని, ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల పశువైద్యాధికారి డాక్టర్ కె చంద్రశేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ సంధ్యారాణి, మండల పరిధిలోని పశువుల యజమానులు రైతులు మండల టిడిపి నాయకులు. పామూరి బాలిరెడ్డి, శ్రీ వెంకటేశ్వర వైన్ షాప్ ప్రొప్రైటర్ పి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్య సాయిబాబా 99వ జన్మదిన కార్యక్రమం

## మున్సిపాలిటీ మహిళలకు చీరల పంపిణీ





పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని పాత సంత మార్కెట్ సమీపంలో ఉన్న శ్రీ సత్య సాయిబాబా ఆలయంలో సత్య సాయి బాబా 99వ జన్మదిన పురస్కరించుకొని శుక్రవారం భగవాన్ సత్యసాయిబాబా కు ఉదయాస్తమాన పంచామృతాభి షేకం సహస్రనామార్చన తదితర పూజా కార్యక్రమాల అనంతరం సత్యసాయి బాబా ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ నిర్వాహకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పులివెందుల పురపాలక ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, నూర్ భాషా సంఘ అధ్యక్షుడు ఓ రసూల్ జె సి ఎస్ ఇంచార్జ్ చంద్రమౌళి,లు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందుకోవడం జరిగింది. వాటిలో భాగంగా భగవాన్ సత్య సాయిబాబా జన్మదినాన్ని పురస్కరించుకుని మున్సిపాలిటీ మహిళా కార్మికులకు వైయస్ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా చీరల పంపిణీ చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద కార్యక్రమాలలో వైయస్ మనోహర్ రెడ్డి పాల్గొని వారి చేతుల మీదుగా భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సాయంకాల సమయాన గ్రామోత్సవ కార్యక్రమాలు ఎంతో వైభవంగా మేళ వాయిద్యాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు సత్యసాయి భక్తులు వైకాపా నాయకులు సంపత్ మరియు విద్యార్థి విభాగం రామ్ లక్ష్మణ్ నాగరాజు, సంపత్,విద్యార్థి విభాగం నాయకులు రామ లక్ష్మణ్, రాఘవేంద్ర, గంగరాజు, గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతు మాత్రమే కాదు- సమస్యల పరిష్కారం కోసం పోరాడే శక్తి ఎమ్మెల్సీ

**రాజకీయ హుందాతనానికి నిదర్శనం ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి**
**కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి**

పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా నియోజకవర్గ సమస్యలను మండలిలో ప్రశ్నించడమే కాక వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడే శక్తి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి దేనని కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం పులివెందుల లోని తన కార్యాలయం నందు పత్రిక సమాచారంగా వారు తెలియజేస్తూ పులివెందుల నియోజకవర్గంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో మరమ్మతులకు కోటి రూపాయలు నిధులు తీసుకురావడం, పులివెందుల నియోజకవర్గం లో ఉన్నటువంటి మెడికల్ కళాశాల తరగతిన పూర్తి చేసి వచ్చే సంవత్సరానికి కల్లా ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి మంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడం ప్రారంభిస్తామని మంత్రి చెప్పడం, అదేవిధంగా వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగిస్తే రైతులు వ్యవసాయం చేయలేరని కాబట్టి రైతుల మోటర్లకు మీటర్లు బిగించకూడదని, సభ దృష్టికి తీసుకెళ్లగా మంత్రి స్పందించి మోటర్లు బిగించే ప్రసక్తి లేదని చెప్పడం జరిగింది, అదేవిధంగా కడప జిల్లాలోని కొన్ని మండలాలను కరువు మండలాలుగా కలెక్టర్ ప్రతిపాదనను పంపిన కూడా కరువు మండలాలుగా ప్రకటించలేదని వాటి గురించి పునర్ పరిశీలించాలని, అదేవిధంగా గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు వారి హక్కుగా వారికి రావలసిన పూర్తి జీతాలు వారికి వచ్చేలా సభ ద్వారా మంత్రి దృష్టికి తీసుకెళ్లడం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఇటువంటి కార్మికుల కష్టాలకు తగిన జీతం ఇవ్వడం వలన వారి జీవన ప్రమాణలు ఆర్థిక అభివృద్ధి చెందుతాయి, దీని ద్వారా దారిద్రరేఖకు దిగువన ఉన్న బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతాయి కాబట్టి, కార్మికుల శ్రమను దోచుకుంటున్నటువంటి కాంట్రాక్టర్ల మీద చర్యలు తీసుకుని కార్మికులకు వారి పూర్తి జీతాలు వచ్చే విధంగా ముఖ్యమంత్రి చెప్పడం రాష్ట్రంలో గురుకుల పాఠశాలలో పని చేస్తున్నటువంటి పారిశుధ్య కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు. త్రిబుల్ ఐటీ లో విద్యార్థులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై శాసనమండలిలో వివరించడం, అదేవిధంగా పులివెందుల నియో జక వర్గంలోని చక్రాయపేట మండలం కాలేటు వాగు ప్రాజెక్టుకు నీళ్లు వస్తే పులివెందుల నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందని గాలేరు నగరి సుజల స్రవంతి నుంచి హంద్రీ నీవా పనులు త్వరగా తిన పూర్తి చేయాలని భూముల రీ సర్వే పేరుతో రైతులు చాలా ఇబ్బందులు గురవుతున్నారని, అదేవిధంగా ఫ్రీ ఓల్డ్ భూముల అవినీతి గురించి సమగ్ర విచారణ చరపాలని అన్నమయ్య జిల్లాలో పేదల భూములను పెత్తందారులు ఆక్రమించడం జరిగిందని, సరియైన లబ్ధిదారులను గుర్తించి వారి భూములను వారికి వచ్చే విధంగా సమక్షంలో మంత్రుల దృష్టికి తీసుకుపోవడం, పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి బాటలో ప్రయాణింప చేసేలా పులివెందుల నియోజకవర్గ సమస్యల పైన శాసనమండలిలో భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడడం నిధులను తీసుకొని రావడం పులివెందుల ప్రజానీకం వర్షం వ్యక్తం చేస్తుంది, రాజకీయాలకు అతీతంగా ప్రోటోకాల్ విషయంలో అందరికీ సమానంగా వర్తించాలని మాట్లాడడం రాజకీయా హుందాతనానికి నిదర్శనమని కడప పార్లమెంటు కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి, రోటరీ పురం రఫీ, నారాయణ రెడ్డి పాల్గొన్నారు.



# బీచ్ వాలీబాల్ పోటీలకు బాలికల పాఠశాల విద్యార్థిని ఎంపిక



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్.జి.ఎఫ్) ఆధ్వర్యంలో కమలాపురం మండలం పెద్ద చెప్పలి నందు నిర్వహిస్తున్న బీచ్ వాలీబాల్ పోటీలలో శ్రీ గోవిందమాంబ బాలికల ఉన్నత పాఠశాల నందు 9వ తరగతి చదువుతున్న సి. జెస్సీ అనే విద్యార్థిని, బాపట్లలో జరిగే రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు యన్. నిర్మలాదేవి పేర్కొన్నారు. విద్యార్థినిలు చదువుతోపాటు క్రీడల్లో రాణించడానికి ఎస్.ఎ.,పిఈ. పి.పుష్పలత ప్రోత్సాహముతో గతంలో కూడా తమ పాఠశాల విద్యార్థినులు వివిధ రకాల క్రీడా పోటీలలో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు వారు తెలిపారు. బాలికలు ఇప్పటినుండే చదువు క్రమశిక్షణతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఎప్పటికప్పుడు మోటివేషన్ చేస్తూ ధైర్యాన్ని నింపుతున్న బాలికల పాఠశాల సీనియర్ తెలుగు అధ్యాపకులు లెక్కల కొండారెడ్డి ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. తమ పాఠశాల నుండి ప్రతి ఏడాది ఏదో ఒక క్రీడల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు.

# మున్సిపాలిటిలో అవినీతి జలగలు

## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు విశ్వనాధ నాయక్




రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: ప్రభుత్వ ధనాన్ని జలగల పట్టి పీడిస్తూ దోచుకుంటున్న అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు విశ్వనాధ నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవినీతికి పాల్పడు తున్నటువంటి రాయచోటి మునిసిపల్ కమిషనర్ వాసు బాబును, 24వ వార్డు సచివాలయ సెక్రెటరీ రామ్మోహన్ రెడ్డిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ధనం లక్షలాది రూపాయలను అనధికారికంగా డ్రా చేసి లూటీ చేస్తున్నారని ఆరోపించారు. 24వ వార్డు సచివాలయంలో సెక్రటరీగా రామ్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారు. అతనికి ఎటువంటి ప్రభుత్వ ఉత్తర్వులు కానీ మరియు డిప్యూటేషన్ చేయకపోయిన అంతా తానై రాయచోటి మున్సిపల్ కార్యాలయంలో చక్రం తిప్పుతుంటే అందుకు మున్సిపల్ కమిషనర్ వాసు బాబు వత్తాసు పలకడం ఎంత వరకు న్యాయం అని ప్రశ్నించారు. మున్సిపల్ కార్యాలయంలో శానిటరీ ఇన్ స్పెక్టర్ నరసింహులు పని చేస్తున్నప్పటికీ ఆయనను మున్సిపల్ కమిషనర్ 9వ వార్డు సెక్రటరీగా డెమోట్ చేశారన్నారు.క్లాప్ ఆటోల సూపర్ వైజర్ గా గోవింద నాయక్ పని చేస్తున్నప్పటికీ ఆయన ఉద్యోగానికి రామమోహన్ రెడ్డి ఆటంకం కలిగిస్తూ విధులకు రానీయకుండా చేస్తున్నారని తెలిపారు. రామమోహన్ రెడ్డి ఆటో రిపేర్లు, డీజిల్ మరియు ఆటోల నిర్వహణకు మూడు నెలల వ్యవధిలో దాదాపు 20 లక్షల రూపాయల తప్పుడు బిల్లులు పెడుతుంటే కమిషనర్ ఏమి చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ తప్పుడు బిల్లుల వాటలో కమిషనర్ కు వాటా ఉన్నట్లు దీనిని బట్టి అర్థం అవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం చెత్త పన్ను వసూలు చేరాదని చెబు తున్నప్పటికీ రాయచోటిలో మున్సిపాలిటిలో మాత్రం అందుకు భిన్నంగా టెంకాయల అంగళ్లు, ఆసుపత్రి, రెస్టారెంట్లు హెరీటల్స్ దగ్గర అనధికారికంగా వేల రూపాయలు వసూలు చేస్తున్నట్లు కమిషనర్ కు తెలియదా అని అయన ప్రశ్నించారు. మున్సిపాలిటిలో 24 క్యాప్ ఆటోలు ఉండగా కేవలం 10 మంది మాత్రమే డ్రైవర్లు ఉన్నారు. మిగిలిన ఆటోలకు పారిశుద్ధ్య కార్మికులను నియమించుకుని ఒకవైపు పారిశుద్ధ్యం పనులు చేయించుకుంటూ మరో వైపు డ్రైవర్ పని చేయించుకుంటూ శ్రమదోపిడి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా రామమోహాన్ రెడ్డిపై ఆయనకు వత్తాసు పలుకుతున్న మున్సిపల్ కమిషనర్ వాసు బాబులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ ధనాన్ని రికవరీ చేయకపోతే కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రే డ్ సుధీర్ కుమార్, లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు మూడే శంకర్ నాయకులు పాల్గొన్నారు.

**ఇంటి పన్ను కోసం ముడుపులు చెల్లించాల్సిందే :**

రాయచోటి మున్సిపల్ పరిధిలో కొత్తగా ఇల్లు నిర్మించుకుని ఆ ఇంటికి ఇంటి పన్ను రావాలంటే ముడుపులు చెల్లించుకోక తప్పడం లేదు. రెవెన ఇన్ స్పెక్టర్ గా పనిచేస్తున్న గౌసియా బాను ముడుపులు తీసుకుంటున్నట్లు ఆరోపణలు బలంగా వినవస్తున్నాయి. ఆర్ ఐ ఫీల్డ్ కు వెళ్లకుండా అడ్మిన్లు, బిల్ కలెక్టర్ల నుంచి పన్నులు వసూలు చేస్తున్నారు. కొత్తగా ఎవ్వరైనా ఇంటి పన్ను కావాలని దరఖాస్తు చేసుకుంటే వెంటనే ఎవ్వరి సహాకారం లేకుండా స్వయంగా ఆర్ఐ ఆ ఇంటికి వెళ్లి బేరసారాలు అడి డబ్బులు తీసుకుంటున్నట్లు పలువురు అంటున్నారు. ఈ విషయం కమిషనరు తెలిసినా కూడా ఎందుకు చర్యలు తీసు కోలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా రాయచోటి మున్సిపాలిటిలో ఏమి జరుగుతున్నదో ఒక్క సారి జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేపట్టి అవినీతికి పాల్పడ్డ అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# కూటమి పాలనలో గ్రామాల్లో మితిమీరిన దాడులు,దౌర్జన్యాలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ రెడ్ బుక్ సంస్కృతిని తీసుకువచ్చి గ్రామాలలో విషపు బీజాలు నాటడంతో కక్ష్యలు,దాడులకు ఆజ్యం పోస్తున్నారని మదనపల్లె వైయస్సార్ పార్టీ సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహమ్మద్ ఆరోపించారు.తెలుగుదేశం పార్టీ వారి దాడిలో గాయపడిన మదనపల్లె మండలం అంకిశెట్టిపల్లికి చెందిన గంగులమ్మ,బాలకృష్ణలను మదనపల్లె సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం మదనపల్లె వైయస్సార్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్,వైయస్సార్ పార్టీ నాయకులు పరామర్శించి,దాడికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాడికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత రెడ్‌బుక్ సంస్కృతి అమలు చేయడం ద్వారా గ్రామాలలో ప్రశాంతత కరువైందని,టిడిపి వారి దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. .టిడిపి వారి విష సంస్కృతిని అడ్డుకుంటూ,ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తామని తెలిపారు. ప్రతి వైయస్సార్ పార్టీ కార్యకర్త ధైర్యంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లె మహేష్ బాబు, హబీబ్, వైసీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదుకు విశేష స్పందన



మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది.ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని బెంగళూరు బస్టాండ్ నందు ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడం పట్ల టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సభ్యత్వ నమోదులో టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,వినోద్,శీను రాయల్,ఐటిడిపి రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు వేల్పుల వెంకటేష్, సుధాకర్,పెరవలి మధుసూదన్,నాగమణి,స్వరూప,శ్యామలమ్మ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి సభ్యత్వ నమోదుతో ప్రతి కార్యకర్త కుటుంబానికి భరోసా లభిస్తుందన్నారు.రూ.100 చెల్లించి సభ్యత్వాన్ని తీసుకుంటే,రూ.5 లక్షల వరకు బీమా లభిస్తుందన్నారు. మదనపల్లె లో ఎక్కువ సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయించి తద్వారా ఎమ్మెల్యేకి మంచి గుర్తింపు తీసుకొస్తామని వారు స్పష్టం చేశారు.

# ఉచిత మెగా జాబ్ మేళాలో 35 మంది ఎంపిక




రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో భాగంగా మోడెం చిన్నప్ప చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రాయచోటి నియోజకవర్గంలోని నిరుద్యోగుల సౌకర్యార్థం ప్రతి నెల 4 వ శుక్రవారం జాబ్ మేళా నిర్వహణలో భాగంగా మొదటి విడతగా శుక్రవారం రాయచోటి పట్టణంలోని మదనపల్లి రోడ్డులో గల బిజెపి కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,తొగట వీర క్షత్రియ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోడెం వీరాంజనేయ ప్రసాద్ ఆధ్వర్యంలో ఉచిత మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి పట్టణంతో పాటు నియోజకవర్గంలోని పలు మండలాల నుండి వచ్చిన 157 మంది నిరుద్యోగులకు వివిధ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలకు ఎంపికలను చేపట్టారు.ఈ సందర్భంగా మోడీ వీరాంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో అత్యంత వెనుకబడిన నియోజకవర్గమైన రాయచోటి ప్రాంతంలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ ముందడుగు వేస్తోందన్నారు. ఇందులో భాగంగానే మొదటగా హీరో, మోటో కార్ప్,డైకిన్,వింగ్ టెక్,నియోలినిక్,ఇన్ఫిలూమ్ వంటి ఐదు కంపెనీల ద్వారా నెలకు రూ.14 వేల నుండి రూ.21 వేల జీతంతో శ్రీ సిటీ,రేణిగుంట, మంబట్టులలో పనిచేసే విధంగా 35 మంది నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు పొందడం హర్షించదగ్గ విషయం అన్నారు.రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా గల నిరుద్యోగ యువతీ యువకులు మోడం చిన్నప్ప చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతి నెల జరిగే ఈ జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో,ఓబీసీ మోర్చా జనరల్ సెక్రటరీ వెంకట రమణగౌడ్, మాజీఎంపీపీ మోడెంనాగభూషణం పాల్గొన్నారు.

# ఉద్యాన డిగ్రీ పట్టా విద్యార్థులకు బంగారు బాట

## కళాశాల డీన్ పిటి శ్రీనివాస్




రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని డాక్టర్ వైయస్సార్ ఉద్యాన కళాశాల లో ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని అత్యంత వైభవ పేతంగా కళాశాల డీన్ పిటి శ్రీనివాస్, ఎస్ యు వి ప్రొఫెసర్ ఆర్ వి సురేష్ కుమార్ ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల గురించి మాట్లాడారు. శుక్రవారం వైయస్సార్ ఉద్యాన కళాశాల ఆవరణమునందు ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ 20, 24 విద్య సంవత్సరానికి సంబంధించి నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలను ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు పలు సూచనలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వి ఎస్ సి ఆర్టికల్చర్ డిగ్రీ కోర్స్ పూర్తిచేసి పట్టాతో బయటకు వెళితే నేవీ అన్ని రకాల పోటీ పరీక్షలతో పాటు ప్రైవేటు, గవర్నమెంట్ శాఖలలో ఎన్నో రకాల ఉద్యోగాలకు అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. చాలామంది ఉద్యాన పట్టా కేవలం డిగ్రీ కాగితపు ముక్క అనుకుంటారని కానీ పట్టాతో బయటకు వెళితే ప్రపంచవ్యాప్తంగా ఎన్నో రంగాలలో మెరుగైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని అప్పుడు అందరికీ అర్థమవుతుందని అన్నారు.

**అలరించిన విద్యార్థుల నృత్యాలు.**

అనంతరాజుపేటలో హార్టికల్చర్ కళాశాల ఫ్రెషర్స్ డే సందర్భంగా విద్యార్థులు చక్కటి నృత్యాలతో చూపులను ఆకట్టుకునే విధంగా నృత్యాలను చేశారు. విద్యార్థులు విద్య తో పాటు పలు రకాల సాంస్కృతిక విభాగాలలో నైపుణ్యత సంపాదించాలని వారు అన్నారు. కార్యక్రమంలో ఉద్యాన కళాశాలకు చెందిన ప్రొఫెసర్లు సైంటిస్టులు తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# దరఖాస్తు చేసుకోండిలా

చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇల్లు లేని నిరుపేదలు ఎవరైనా ఉంటే కచ్చితంగా సంబంధిత డాక్యుమెంట్లతో మీ దగ్గరలో ఉన్న సచివాలయానికి కానీ మండల లో ఉన్న గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో కానీ దరఖాస్తు చేసుకోవచ్చని ఎంపీడీవో మోహన్ తెలియజేశారు ఆయన మాట్లాడుతూ దరఖాస్తు చేసుకునేవారు కచ్చితంగా కుటుంబంలోని అందరి ఆధార్ కార్డులు మరియు రేషన్ కార్డు బ్యాంక్ అకౌంటు కులం వివరాలతో దరఖాస్తు నింపి అప్లికేషన్ కు జిరాక్స్ కాపీలు కూడా జతపరచాలని ఆయన అన్నారు ప్రస్తుతం ప్రోగ్రెస్ లో ఉన్న ఇల్లు కచ్చితంగా డిసెంబర్ లోపల పూర్తి చేయాలని ఆయన తెలియజేయడం జరిగింది కొత్త ఎండ్లకు ఈనెల చివరివరకు అవకాశం ఉందని ఇల్లు లేని నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ డి ఈ ఏ ఈ ఇంజనీరింగ్ సచివాలయ అసిస్టెంట్లు పాల్గొన్నారు

# బద్వేల్ బేకరీలో కాలం చెల్లిన పదార్థాలు...!




బద్వేలు, మేజర్‌న్యూస్: బద్వేల్ పట్టణంలోని సిద్ధవటం రోడ్‌లో ఉన్న విజయ స్వీట్స్ బేకరీ నిర్వాహకులు కాలం చెల్లి చెడిపోయిన తీపి పదార్థాలను కొనుగోలు దారు నికి అమ్మడం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమౌతుంది. పట్టణంలో బేకరీలలో నాణ్య తలు పాటించకుండా ఇష్టానుసారం పదార్థా లు తయారుచేసి కొనుగోలుదారులకు అంట గట్టడం పరిపాటిగా మారింది. శుక్రవారం ఉదయం కొనుగోలుదారుడు ఆ బేకరీ షాపు యందు కేక్స్ కొనుగోలు చేసి ఇంటికి వెళ్లి చూసుకోవడంతో ఆ పదార్థాలు చెడిపోయి దుర్వాసన రావడంతో మరల బేకరీ నిర్వహ కులకి వెళ్లి మీ షాపులో కొనుగోలు చేసిన పదార్థాలు వాసన వస్తున్నాయని ప్రశ్నించగా మా షాపులో నాణ్యతగానే ఉంటాయని చెప్పడం మీకు నచ్చకపోతే మా పదార్థాలు తిరిగిఇచ్చి మీ డబ్బులు వాపస్ తీసుకోవాలని సిబ్బంది తెలిపారని సమాచారం. మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ కవర్లు నిషేధం ఉన్నప్పటికీ ఆ బేకరీ యందు విచ్చలవిడిగా ప్లాస్టిక్ కవర్లు వినియోగించడం పట్ల సంబంధిత అధికారులకు పట్టించుకోకపోవడంలేదని పలువురు విమర్శిస్తున్నారు. గతంలో ఇలాంటి సంఘటన సిద్ధవటం రోడ్డు బేకరీ యందు దుర్వాసన కలిగిన పదార్థాల అమ్మినప్పుడు ఆ బేకరీపై కొనుగోలుదారుడు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేస్తే హడావిడిగా మున్సిపల్ సిబ్బంది వచ్చి పరిసర ప్రాంతాలను గుర్తించి ఆ బేకరీ యజమానికి ఫైన్ వేయడం జరిగింది. ఏదైనా సంఘటన లు జరిగి నప్పుడే సంబంధిత అధికారులు హడావిడి చేసి వారికి ఫైనులు విధించడం తప్ప మున్సిపల్ సిబ్బంది తినుబండారాలు తయారు చేసే కేంద్రాలను పరిశీలించక పోవడంతో నిర్వాహకులు నాసిరకం పదార్థాలతో తయారు చేసి కొనుగోలు దారులకు విక్రయించడం పరిపాటిగా మారింది. ఈ విషయం మాధ్యమ ప్రసారాలలో రావడంతో అధికారులు హుటా హుటిన బేకరీని తనిఖీ చేసి ఫైన్ వేసినట్లు సమాచారం.సంబంధిత అధికారులు తినుబండారాలు తయారు చేసే కేంద్రాలలో చుట్టూ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉన్నాయా లేదో పరిశీలించాల్సిన అవసరం ఉంది.

# ఇంటి పట్టాలపై రీ సర్వే చేయించండి

## టిడిపి నాయకులు పంతగాని నరసింహ ప్రసాద్



రైల్వే కోడూరు(రూరల్ )మేజర్‌న్యూస్ రైల్వేకోడూరు మండలంలోని ఉర్లగడ్డ పోడు, సమతా నగర్ గ్రామాలలో దళితులకు ఎన్నో సంవత్సరాల క్రితం ఇంటి పట్టాలను ఇచ్చారని అయితే వాటిని రీ సర్వే చేసి అర్హులైన బాధితులకు ఇవ్వాలని, రైల్వేకోడూరు టిడిపి యువ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ అన్నారు. శుక్రవారం రైల్వే కోడూరు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మెహ బూబ్ చాంద్ తో ఆయన చర్చించారు. చాలా కాలం నుండి డీకేటి పట్టాలు ఇచ్చారని అప్పట్లో ఆన్లైన్ చేయకుండానే పూర్తిస్థాయిలో పట్టాలను మంజూరు చేశారని ఇప్పుడైనా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో అయినా పూర్తిగా ఇంటి పట్టాలను మంజూరు చేసి దళితులను ఆదుకోవా లని ఆయన తాసిల్దారు ను కోరారు. ముఖ్యంగా రైల్వే కోడూరు ప్రాంతంలో వైసీపీ ప్రభుత్వంలో ఎన్నో భూ ఆక్రమణలు జరిగాయని అయితే మా ప్రభుత్వంలో అయినా బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని తాసిల్దార్ మెహబూబ్ చాంద్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కస్తూరి దినేష్ నాయుడు, చిగురు పాటి శంకర్,మందపాటి శంకరయ్య, చిగురుపాటి శంకర, కూటమి నాయకులు, బుడుగుంటు పల్లి, ఉర్లగడ్డ పోడు గ్రామాల టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిట్స్ కళాశాలలో జీఐ ట్యాగ్ దరఖాస్తు ప్రక్రియపై సమావేశం



కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని సమీపంలో గల మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు మదనపల్లె టొమాటో కోసం జియోగ్రాఫికల్ ఇండికేషన్ (జీఐ) ట్యాగ్ కోసం దరఖాస్తు ప్రక్రియపై శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యకమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,అడ్వైజర్ ఆర్ అండ్ డి.డాక్టర్ తులసీరామ్ నాయుడు,అసోసియేట్ డీన్ డాక్టర్ శివయ్యతోపాటు మదనపల్లెలోని స్థానిక రైతులు,వ్యవసాయ నిపుణులు,వివిధ మండలాలకు చెందిన రైతు ఉత్పత్తిదారుల సంస్థల ముఖ్య కార్యనిర్వహణాధికారులు (ఎఫ్‌పిఓసిఇఒలు),ఎన్‌జిఓ నిపుణులు,ఉత్ప్రేరక నిర్వహణ సేవల నిపుణులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ముందుగా ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ మన మదనపల్లె నందు ప్రఖ్యాతి గాంచిన మదనపల్లె టొమాటో,దాని నాణ్యత మరియు ప్రత్యేక లక్షణాలకు పేరుగాంచిన ప్రాంతంగా చెప్పుకోవచ్చునన్నారు.మన ప్రదేశంలో ప్రధాన ఉత్పత్తి ఈ టమేటా అని,ఇందులో అద్భుతమైన పరిశోధనలు నిర్వహించేందుకు అవకా శం ఉందని ఆయన అన్నారు.టమోటా యొక్క వ్యవసాయ పద్ధతులు, షెల్ఫ్ లైఫ్ మరియు మార్కెట్ విలువను మెరుగుపరచడంపై ఈ పరి శోధన ఉంటుందని రైతులకు ప్రయోజనం చేకూర్చడం, ఎగుమతి అవకాశాలను మెరుగుపరచడం స్థిరమైన వ్యవసాయ పద్ధతులను నిర్ధారించడం లక్ష్యంగా మేము ముందుకు వెళుతున్నట్లు ఆయన అన్నారు.ముఖ్యంగా మదనపల్లె టొమాటో ఉత్పత్తి మరియు పంపిణీలో వ్యవసాయ సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడంలో అధునాతన సాంకేతికతలు వినూత్న పరిష్కారాల సామర్థ్యాన్ని ఇందులో హైలైట్ చేస్తున్నట్లు ఆయన అన్నారు.మదనపల్లె టొమాటో తన విశిష్టమైన రుచి,ఆకృతి మరియు దాని కోసం ప్రసిద్ధి చెందిన మదనపల్లె టొమాటో కోసం జియోగ్రాఫికల్ ఇండికేషన్ (జీఐ) ట్యాగ్ కోసం దరఖాస్తు ప్రక్రియలో భాగంగా కళాశాల అసోసియేట్ డీన్ ఆర్ అండ్ డి డాక్టర్ శివయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని మదనపల్లె ప్రాంతంలో పండించే టమోటాలకు గౌరవనీయమైన లేబుల్‌ను కలిగి ఉండేలా నిర్ధారిస్తుందని,వాటిని ఇతర రకాల నుండి వేరు చేసి మార్కెట్ ప్రయోజనాన్ని అందిస్తుందన్నారు.ఈ ప్రాంతం యొక్క వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను పెంచుతుందని,స్థానిక రైతుల ప్రయోజనాలను కాపాడుతుందని మరియు మదనపల్లె టమోటాకు ప్రపంచ గుర్తింపును పెంచుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మదనపల్లె టొమాటో గ్రోవర్స్ అసోసియేషన్,ఎన్.వినాయక రెడ్డి, ఎపిఎంఎఎస్ డైరెక్టర్-ఎపి, విభాగాధిపతులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# కొత్తకోడూరు గంగమ్మ తల్లి వార్షికోత్సవంలో ముక్కా వరలక్ష్మమ్మ



రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్ రైల్వే కోడూరు మండలం కొత్తకోడూరు నందు గంగమ్మ తల్లి ఆలయ నాలుగోవ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, అన్నమయ్య జిల్లా అథారిటీ చైర్మన్ అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముక్కా వరలక్ష్మమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతనను కలిగి ఉండాలని అప్పుడే మనిషికి ప్రశాంతత దైవభక్తి అలబడుతుందని ఆమె అన్నారు. నాలుగోవ వార్షికోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆమె అన్నారు. అనంతరం కొత్తకోడూరు గ్రామస్తులు ముక్కా వరలక్ష్మమ్మ ను పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున స్థానిక మహిళలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా టాస్క్ ఫోర్స్



బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శశి భూషణ్, జిల్లా గణాంక అధికారి రమేష్ రెడ్డి జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు సురేంద్రనగర్, గుంతపల్లి వార్డు సచివాలయము నందు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రందద్వారా ప్రజలకు అందుతున్న సేవలపై కడప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ టాస్క్ ఫోర్స్ రికార్డులు పరిశీలించారు, ఈ పర్యవేక్షణలో భాగంలో గర్భిణీ స్త్రీలకు,కౌమర బాలికలకు రక్తహీనతకు సంబంధించిన హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి రికార్డ్స్ అండ్ మరియు రిపోర్టులను తనిఖీ చేయడమైనది, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శశి భూషణ, జిల్లా గణాంక అధికారి రమేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామం, పట్టణంలోని గర్భిణీలకు, బాలింతలకు, కౌమార బాలికలకు, రక్తహీనత లేకుండా చూడవలసిన బాధ్యత ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తల పైన ఉన్నదని పేర్కొన్నారు. ప్రతి గర్భిణీని రీ ప్రోడక్ట్ అండ్ చైల్డ్ హెల్త్ అంతర్జాలంలో నమోదు చేసి ఆరోగ్యసేవలు సరైన సమయం లో అందించి మాతృమరణాలు శిశుమరణాలు లేకుండా చూడాలనానరు. కార్యక్రమంలో జిల్లా పబ్లిక్ హెల్త్‌నర్స్ అరుణ కుమారి, డిపిఎంయు నారాయణ డిప్యూటీ స్టాటి స్టికల్ ఆఫీసర్ హరినాథ్, హెల్త్ ఇన్ఫర్మేషన్ మేనేజ్మెంట్ రాజశేఖర్, హెల్త్ ఎడ్యుకేటర్ బి.వెంగయ్య కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె చంద్రావతి, హెల్త్ సూపర్వైజర్ కే. వెంకటమ్మ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హర్షిత, శిరీష, సుస్మిత రాధా, ఏఎన్ఎం బి. సంధ్య, ఆర్ లక్ష్మీదేవి శ్రీ పద్మావతి సివి సుబ్బనసమ్మ, ఆశా కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

# అనాథలకు దుప్పట్లు పంపిణీ



యర్రగుంట్ల, మేజర్ న్యూస్: పట్టణంలోని బస్టాండ్, రైల్వే స్టేషన్, రోడ్ల పై ఉన్న అనాథలకు గురువారం అర్ధరాత్రి వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ ఆకలి, చలి మనిషిని కృంగదీస్తాయన్నారు. చలిని నుంచి అనాథలను కాపాడేందుకు దాతల సహకారంతో ప్రతి ఏటా చలికాలంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్నా మన్నారు. రాత్రి 11 గంటల నుండి ప్రతి వీధి తిరిగి అవసరమైనవారికి మాత్రమే దుప్పట్లు అందచేస్తామన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు శ్రీనివాస రెడ్డి, నరసింహా, విజయ్, సురేష్, పెద్ది రెడ్డి, రాజా రెడ్డి, రామన్నాథ్‌లు పాల్గొన్నారు

## మామిడి పూత కొరకు ఉద్యాన అధికారుల సూచనలు పాటించాలి



సిద్ధవటం మేజర్‌న్యూస్ మండలంలోని శుక్రవారం నాడు టక్కోలు రైతు సేవా కేంద్రంలో టక్కోలు ,మాచుపల్లి , లింగంపల్లి ,కడపాయపల్లి గ్రామాల పరిధిలో మామిడి రైతులకు ఉద్యాన అధికారి జయ భరత్ రెడ్డి ఆధ్వర్యంలో పూత సమయంలో నవంబర్,డిసెంబర్ మాసాలల్లో పాటించవలసిన చర్యల పైన మామిడి రైతులకి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమంలో భాగంగా మామిడిలో ఒకేసారి పూత రావటం కోసం నవంబర్ డిసెంబర్ నెలలో 13 -0-45ఏ10 గ్రాములుం1.5 గ్రాముల జింక్ం1 గ్రాముల బోరా లీటర్ నీటికి కలిపి పిచికారి చేసినట్లు అయితే మంచి పూత పొందవచ్చు. తేనెమంచి పురుగు నివారణకు పూమొగ్గ దశలో బుప్రు పుజిన్ఏ1.5 హెక్సా కొనజోల్ నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. ఈ కార్యక్రమంలో చెన్నై వారి సారథ్యంలో తీసుకొచ్చిన %ఖీ×దీూూ% టెక్నాలజీని పరిచయం చేస్తూ మామిడిలో అధిక దిగుబడుల కోసం ఈ టెక్నా లజీ ఉపయోగపడుతుందని తెలిపారు. కాండం తొలుచు పురుగు నివారణ చర్యలు గురించి తెలిపారు. డ్రిప్ పరికరాల రాయితీ పైన ఇవ్వబడుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సిద్దవటం మండలం రైతులు, సిబ్బంది వంశి, శ్రీనాథ్,.కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న పోతుల సాయినాథ్



ములకలచెరువు,మేజర్ న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం ములకల చెరువు మండలం మద్దినాయునిపల్లి గ్రామం దాసిరెడ్డిగారిపల్లికి చెందిన శ్రీమతి నాగలక్ష్మి ఉప్పు అమర్ నాథ్ ములకలచెరువు మండలం సోంపల్లి 2 గ్రామం అంగిడోలపల్లికి చెందిన శైలజ తమ్మిశెట్టి మణికంఠ కుమార్ వారి నూతన గృహ ప్రవేశ ఆహ్వానం మేరకు తంబళ్లపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ ములకలచెరువు మండలాధ్యక్షుడు పూజారి సురేం ద్ర, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, ఆవుల శంకర, అంగడోలపల్లి రాజ శేఖర్, గుడిపల్లి చంద్రమోహన్, నరసింహమూర్తి, అర్జున్, నాగేంద్ర జనసేన కార్యకర్తలు నాయకులు హాజరయ్యారు.

## వివాహ వేడుకకు హాజరైన ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లె మండలం,పోతబోలు సర్పంచ్ కుమారుడి వివాహ వేడుక శుక్రవారం రామతులసమ్మ కళ్యాణ మండపం నందు ఘనంగా జరిగింది.ఈ వేడుకకు రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,మదనపల్లె వైయస్సార్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ హజరై వధూవరులను ఆశీర్వదించారు.ఇందులో భాగంగా ఎంపీ మిథున్ రెడ్డి నాయకులు, కార్యకర్తలతో ముచ్చటించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ వివాహ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,మాజీ ఏపీఎండీసీ చైర్ పర్సన్ షమీమ్ అస్లాం,దుబ్బిగానిపల్లి సర్పంచ్ బుడ్డన్న,కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్,అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డ్ మాజీ చైర్మన్ కరీముల్లా,హజ్ కమిటీ మాజీ డైరెక్టర్ ఇర్ఫాన్ ఖాన్,కొత్తపల్లి కన్వీనర్ మహేష్ బాబు,మాజీ సైనికుడు చిప్పిలి మల్లికార్జున రెడ్డి,కొత్తిండ్లు హబీబ్,కౌన్సిలర్లు,సర్పంచులు వైయస్సార్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అపార్ అప్డేట్ సర్వే 100 శాతం పూర్తి చేయండి

### డిఎల్‌డిఓ అమర్నాథ్ రెడ్డి



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలం లో విద్యార్థుల పూర్తి డేటా సేకరణలో భాగంగా చేపట్టిన అపార్ అప్డేట్ 100 శాతం పూర్తి చేయాలని డి ఎల్ డి ఓ అమర్నాథ్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఆయన తంబళ్లపల్లె, కన్నె మడుగు సచివాలయాల ను సందర్శించి ఆధార్ సెంటర్ వెరిఫికేషన్ పై ఆరా తీశారు. ఎంపీసీ అకౌంట్లు చేయించడంలో సచివాలయ సిబ్బంది చొరవ చూపాలని సూచించారు. అసంపూర్తిగా ఉన్న పక్కా గృహాల నిర్మాణాల వేగవంతం చేయడానికి లబ్ధిదారులను ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రోత్సహించాలన్నారు. పంచాయతీలలో హౌస్ టాక్స్ ఆరు రోజు లోపల ఆన్లైన్ చేయాలని ఇప్పటికీ మండల వ్యాప్తంగా 10764 అసైన్మెంట్స్ పెండింగ్లో ఉన్నాయని ఈనెల 26వ తేదీ లోపు ఆన్లైన్ పూర్తి చేయాలని సూచించారు. సచివాలయాల పరిధిలోని గ్రామాలలో సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. గ్రామాలలో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధిలైట్లు, మౌలిక సదుపాయాల కల్పన తో పాటు ప్రభుత్వ పథకాల అమలులో ప్రజలతో మమేకమై పథకాలు అందడానికి సహకరించాలన్నారు. విధి నిర్వహణలో సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. ఆయన వెంట ఏవో థామస్ రాజా, ఈ ఓ ఆర్ డి దిలీప్ కుమార్ నాయక్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇల్లు లేని పేదలు దరఖాస్తు చేసుకోండి

### మండల అధ్యక్షుడు వై.జి సురేంద్ర యాదవ్



కురబలకోట, మేజర్ న్యూస్ ఇల్లు లేని పేదలు మంజూరు కొరకు దరఖాస్తు చేసుకోవాలని కురబలకోట మండల అధ్యక్షుడు వై.జి సురేంద్ర యాదవ్ కోరారు. మండలంలోని ఎన్టీఆర్ గృహ యోజన పథకం కింద అర్హులైన వారం దరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ జయచంద్ర రెడ్డి తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, హౌసింగ్ కార్పొరేషన్ మంత్రిలతో మాట్లాడి తంబళ్లపల్లికి నియో జక వర్గానికి తగినన్ని కాలనీ ఇళ్లను కేటాయించుకోని రావడం జరిగిందన్నారు .కావున అర్హులైనటువంటి ప్రతి ఒక్కరూ మీ పంచాయతీలోని ఎన్డీఏ కూటమి నాయకుల దగ్గరకు మీ యొక్క ఆధార్ కార్డు ,రెండు పాస్ సైజు ఫోటోలు, రేషన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ ఇండియన్ లేదా స్టేట్ బ్యాంక్ గాని అంద చేయాలన్నారు. ( సప్తగిరి గ్రామీణ బ్యాంక్ అకౌంట్ చెల్లబాటు కాదని అన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కమలాపురం ఎమ్మెల్యే చొరవతో వేగం పుంజుకున్న రోడ్డు పనులు

### కళాశాల చైర్మన్ సి వి, రాజగోపాల్ రెడ్డి



కమలాపురం మేజర్‌న్యూస్ : పాత స్టేట్ బ్యాంకు నుండి డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల మీదుగా వాటర్ ట్యాంక్ వరకు సిమెంట్ రోడ్డు, ఇరు వైపులా డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ పనులలో భాగంగా కమలాపురం మున్సిపల్ కమిషనర్ జగన్నాథం, ఎమ్మార్వో శివరాం రెడ్డి,, డిప్యూటీ ఎమ్మార్వో శ్రీకాంత్ , మున్సిపల్ ఇంజనీర్ సురేష్, మరియు సర్వేయర్ సురేంద్రలు కలిసి రోడ్డు మార్కింగ్ పనులను చేపట్టడం జరిగింది. ఈ అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభం కావడానికి ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి చరవతో ప్రశంసనీయమైనదని సిఎస్ ఎస్ ఆర్, ఎస్ఆర్ఆర్ ఎమ్ డిగ్రీ,పీజీ కళాశాల చైర్మన్ సి.వి.రాజగోపాల రెడ్డి, ప్రజలు ఎమ్మెల్యే కి మరియు పెద్దలు రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్త నరసింహారెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## న్యాయం చేయండి




కడప, మేజర్‌న్యూస్ : ఎయిడెడ్ పోస్టుల నియామకాలలో వెంకట సుబ్బమ్మకు న్యాయం చేయాలని ప్రజాసంఘాలు నేతలు డిమాండ్ చేశారు. కడప నగరంలో బిషప్ హౌస్ ఎదుట ప్రజా సంఘాల నేతలతో ఆమె శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్సీఎమ్ పాఠశాలలో 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న వికలాంగురాలైన వెంకటసుబ్బమ్మకు ప్రభుత్వ ఎయిడెడ్ పోస్టుల భర్తీకి ఉత్తర్వులు ఇచ్చినా బిషప్ ప్రతినిధులు మాత్రం తీరని అన్యాయం చేస్తున్నా రన్నారు.మొత్తం29పోస్టులుమంజూరు కాగా 28 పోస్టులు భర్తీ చేసి నాదగ్గరకు వచ్చేసరికి ఇవ్వకుండా తిప్పుచున్నారన్నారు. 14 సంవత్స రాలు పనిచేసిన ఆమెను కాదని 9 సంవత్సరాలు పనిచేసిన పాదర్ల బంధువుల కు కేటాయించి అన్యాయం చేస్తున్నారని వారు ఆరోపించారు. నాకు న్యాయం చేసే వరకు ఇక్కడ నుండి కదిలేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్, ఎంఆర్పిఎస్ నాయకులు మాతయ్య, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీటీఎం-2 పంచాయతీలో ముమ్మరంగా సభ్యత్వ నమోదు



మదనపల్లె,మేజర్ న్యూస్ : శాసనసభ్యులు షాజహాన్ బాషా ఆదేశాల మేరకు మదనపల్లి మండలం,సిటిఎం-2 పంచాయతీ రేగంటివారిపల్లి నందు శుక్రవారం ముమ్మరంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.ఇందులో మాజీ సర్పంచ్ డి.రెడ్డి రాంప్రసాద్,టిడిపి సీనియర్ నాయకులు చల్లా నరసింహులు,చల్లా శ్రీనివాసులు,మిట్టపల్లి భాను మరియు మిట్టపల్లి రాజు పాల్గొని పలువురి చేత సభ్యత్వాన్ని నమోదు చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,యువ మంత్రి నారా లోకేష్ టిడిపి నాయకుల,కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు.ఇందులో భాగంగా సభ్యత్వం నమోదు ద్వారా పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారన్నారు.రూ.100 చెల్లించి సభ్యత్వాన్ని తీసుకుంటే రూ.5 లక్షల వరకు బీమా పొందవచ్చునన్నారు.అదేవిధంగా వారి కుటుం బానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని టిడిపి నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా సభ్యత్వ నమోదు చేసుకోవాలని,తద్వారా లబ్ధి పొందాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,రేగంటివారిపల్లి ప్రజలు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు వేతనాలు చెల్లించాలి -సిఐటియు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణం లోని అంబేడ్కర్ సర్కిల్ నందు భవనంలో సిఐటియు ఆద్వర్యంలో కార్మిక, కర్షక కాంట్రాక్టు ఉద్యోగుల , రైతుసంఘాలతో కేంద్ర ప్రభుత్వ విధానాలపై శంఖరావాన్నీ పూరించాలని సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భైరవ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, బిజెపి ప్రభుత్వ విధానాల్లో మార్పు లేదని ఆయన అన్నారు. కుక్క తోక వంకరని మరోసారి మోడీ ప్రభుత్వం రుజువు చేసుకుంటుంది అనీ వారన్నారు. ఎన్డీఏ లో భాగస్వామ్యంగా ఉన్న తెలుగు దేశం, జనసేన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అదే విధానాలను అమలు చేస్తూన్నారని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 500 జిల్లాల్లోనూ ఈనెల నవంబర్ 26 వ తేదీన కడపలో జరిగే ర్యాలీ సభలను, ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు చేస్తుందని వారు అన్నారు. సర్వసంపదలు సృష్టించేది కార్మిక వర్గం, ప్రజలకు తిండిపెట్టేది రైతాంగం వర్గం, కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరికి వ్యతిరేకంగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లో పెట్టుబడిదారులకు అనుకూలంగాను, గత 10 సంవత్సరాలలో బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు 19.28 లక్షల కోట్లు రుణమాఫీ పన్నురాయితీ, ప్రోత్సా హాల పేరుతో ప్రజల ధనాన్ని దోచి పెట్టిందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. విశాఖ స్టీల్ ప్లాంట్ తోసహా భారీ పరిశ్రమలు, గనులు, సముద్రతీరాన్ని, కారు చౌకగా కార్పొరేట్లకు బిజెపి ప్రభుత్వం కట్టబెట్టిందన్నారు. ప్రభుత్వరంగ పరిశ్రమలన్నీ ప్రవేటురంగాల వారికి అమ్ముతాము లేదా మూసివేస్తాం అనేవిధానాలు అమలు చేస్తుందన్నారు. కార్మికులకు కనీసవేతానాలు రూ. 26లు ఇవ్వలేదన్నారు గత పది సంవత్సరాల నుంచి కనీస వేతానాలు ఏ మాత్రం పెరగలేదన్నారు. కానీ ధరలు రెట్టింపుగా పెరిగాయన్నారు. సుప్రీంకోర్టు చెప్పినను అంగన్వాడీ కార్మికులకు, మధ్యాహ్న భోజన కార్మికులను గుర్తించడం లేదని వారు ఆవేదన వ్యక్తపరిచారు. కార్మికులు ఎంతకాలం పనిచేసిన పర్మనెంట్ చేయకూడదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయం సరి కాదని వారన్నారు. కడుపు మండి కార్మికులు తిరగబడతారని పెట్టుబడిదారులకు తెలుసు.అందుకే 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా కేంద్రం మార్చిందన్నారు. స్వాతంత్రం ముందు నుంచి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాల సారాన్ని పిండి కార్మికులను బానిసలుగా పని చేయించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని వారన్నారు. 4లేబర్ కోడ్‌లు వెంటనే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందన్నారు. కావున కార్మికులు పెద్ద ఎత్తున ఈనెల 20వ తేదీన కడపలో జరిగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై శంఖారావాన్ని, ర్యాలీ సభలను జయప్రదంచేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నుంచి చిన్నయ్య, గురయ్యా, రవి ,రామయ్య, తోపుదు మండలం నుంచి షరీఫ్, మహబూబ్ పీరా, భవనిర్మాల నుంచి ప్రకాశం, జేమ్స్, బీబీ, వరలక్ష్మి,లూర్దుమేరి తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియుఆధ్వర్యంలో26న జరిగే దేశవ్యాప్త ఆందోళనను జయప్రదం చేయండి..

### సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు



బద్వేలు, మేజర్‌న్యూస్: బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుస రిస్తున్న కార్మిక- కర్షక-ప్రజావ్యతిరేక విధానాలను, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటుకరణను వ్యతిరేకించాలని పలు సమస్యలపై పలు సమ స్యలపై ఈ నెల నవంబర్ 26 దేశవ్యాప్త ఆందోళనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక సిఐటియు కార్యాల యం నందు శుక్రవారం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 26న జరిగే దేశవ్యాప్త ఆందోళనను జయప్రదం చేయాలని కోరు తూ పాత్రికేయుల సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేసి, కార్మికుల హక్కులను పునరుద్ధరించాలని, పని ప్రదేశంలో సమానత్వాన్ని, భద్రతను పెంచాలని, అసంఘటిత రంగ కార్మికులను రిజిస్ట్రేషన్ చేసి వారికి పెన్షన్‌తో సహా సామాజిక భద్రత అందించాలని, భవన నిర్మాణ కార్మికులను ఈఎస్ఐ పథకంలో చేర్చా లని, సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాల న్నారు. ఈ -శ్రమ పోర్టల్‌లో నమోదు చేసుకున్న కార్మికులందరికీ ఆరోగ్య పథకాలు, ప్రసూతి ప్రయోజనాలు, జీవిత వైకల్య బీమా అమలు చేయాలని, అదేవిధంగా కార్మికులకు కనీస వేతనం 26,000గా నిర్ణయించి అమలు చేసి కాం ట్రాక్టు- ఔట్‌సోర్సింగ్, డైలీ వేజ్, కంటిన్యూజెంట్ ఉద్యోగులను రెగ్యు లర్ చేయాలని, కేంద్ర ప్రభుత్వ స్కీముల్లో పనిచేస్తున్న స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలి న్నారు.ఉపాధి హామీ పని దినాలను 200 రోజులకు పెంచి, రోజు కూ లీ రూ. 600 చేయాలని, అదే విధంగాపట్టణ ప్రాంతాల్లో కూడా ఉపా ధి హామీ పథకం అమలు చేయాలని, రైతులు, పేదల పాలిట ఉరితా డు లాంటి 2020 నూతన ఎలక్ట్రిసిటీ బిల్లును ఉపసంహరించు కోవాలని, వ్యవసాయ మోటార్లకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను బిగించ రాదని, ధరల పెరుగుదలను నియంత్రించి ఆహారం ,మందులు, వ్యవ సాయ ఉపకరణాలు, నిత్యవసరాలపై జిఎస్టిని తగ్గించాలని, పెట్రోలి యం ఉత్పత్తులు వంటగ్యాస్ పై సెంట్రల్ ఎక్సైంజ్ డ్యూటీ తగ్గించాల ని, నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, వలస కార్మికులకు సమగ్ర విధానాన్ని రూపొందించాలని ఇప్పటికే ఉన్న అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టం 1979 బలోపేతం చేయాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తదితర డిమాండ్ల సాధనకై సిఐటియు అఖిలభారత కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 26 తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో కార్యక్రమంలో భాగంగా బద్వేల్ పట్టణంలో నిర్వహించే ధర్నా కార్యక్రమంలో ఉద్యోగ, ఉపా ధ్యాయ, కార్మిక కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రబాబు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, పట్టణ కార్యదర్శి ఎస్కె ఆదిల్, మహిళా విభాగం నాయకురాలు సి. నాగలక్ష్మి, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డివిజన్ కార్యదర్శి పిసి కొండయ్య, సిఐటియు పట్టణ నాయకులు రాజగోపాల్,ఐద్వా మహిళా సంఘం పట్టణ నాయకురాళ్లు మోక్షమ్మ, బాలమ్మ, మస్తాన్ బీ,రత్తమ్మ, రజక వృత్తిదారుల సంఘం పట్టణ నాయకులు సుబ్బరాయుదు, బాబు గంగాదేవి,జ్యోతి ఎన్‌పిఆర్‌డి నాయకులు వెంకటపతి వెంకటేశ్వర్లు మూరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేక్షకులకు అంతులేని వినోదం వరల్డ్ టెలివిజ ప్రీమియం

కడప, మేజర్‌న్యూస్ : ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరో సరికొత్త సినిమాతో రాబోతోంది. విలక్షణ నటుడు రావు రమేష్ ప్రధానపాత్రలో నటించిన మారుతీనగర్ సుబ్రమణ్యం సినిమాని ఈ ఆదివారం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ప్రసారం చేస్తోంది. కడుపుబ్బా నవ్విస్తూనే ఆలోచింపజేసే కామెడీ అండ్ ఎమోషనల్ ఎంటర్టైనర్గా ప్రేక్షకులను మెప్పించిన మారుతీనగర్ సుబ్రమణ్యం, నవంబర్ 24న ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు మీ జీ తెలుగులో! మారుతి నగర్ సుబ్రమణ్యం సినిమా మారుతి నగర్లో నివసించే సుబ్రమణ్యం అనే వ్యక్తికి సంబంధించినది. బుజ్జిరాయుడు పెంట్యాల, మోహన్ కార్య సంయుక్తంగా నిర్మించిన మారుతీ నగర్ సుబ్రమణ్యం సినిమాని ఈ ఆదివారం జీ తెలుగు వేదికగా మీరూ తప్పక చూడండి..

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కాన్పుల శాతం పెంచండి...!

### జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.నాగరాజు



బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ మండల పరిధిలోని తొట్టిగారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు ఆ కస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొట్టిగారి పల్లి నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు 10 కాన్పులు జరగాలని వైద్యాధికారులకు, సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడమైనది, ఈ కాన్పులు జరగాలంటే 108, ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్, వైద్య సిబ్బంది అందరు కూడా ప్రతి గర్భిణీ స్త్రీలందరికి కూడా ప్రభుత్వం వారు అందజేయు సేవలను గురించి, ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన కార్యక్రమం గురించి ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ గురించి, గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పులు అయ్యేటట్లు చూడవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని ఆయన తెలిపారు, సంక్రమ ణ,అసంక్రమణ వ్యాధులపై 3.0 సర్వే పైన పరివేక్షణ చేయవలసినదిగా ఆదేశాలు ఇవ్వడమైనది , ప్రతి ఔట్ పేషెంట్‌కు విహెచ్‌ఆర్ లింక్ చేయడము, గర్భి స్త్రీలందరి కూడా అబ్బాఐడ్స్ క్రియేట్ చేయ డము, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి లబ్ధిదారులను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి , వారికి తగిన వైద్యము మరియు సలహాలు సూచనలు ఇవ్వవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొనడమైనది, ఈ కార్యక్రమం డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ వి.మల్లేష్ డాక్టర్ జె. వినయ్ కుమార్ వైద్యాధికారి అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ జి వెంకట్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య, హెల్త్ సూపర్వైజర్ రాఘవ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# కడప గడపన మెరిసిన చిత్రకళ




కడప సిటి మేజర్ న్యూస్: చిత్రకళలో మన జిల్లాకు పలు ప్రత్యేకతలు ఉన్నాయని ఇంటాక్ సభ్యులు మంజులారెడ్డి అన్నారు. భారత జాతీయ కళా సంస్కృతి వారసత్వ పరిరక్షణ సంస్థ ( ఇంటాక్) వారసత్వ వారోత్సవాలలో భాగంగా నాల్గవరోజు శుక్రవారం కడప నగరం నాగరాజుపేట మున్సిపల్ హైస్కూలు విద్యార్థులచే ఉపాధ్యాయుడు, ఇంటాక్ సభ్యుడు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎన్జీఓ కాలనీలోని కళాకృతి ఆర్ట్ గ్యాలరీని సందర్శింపజేశారు. ఈ సందర్భంగా మంజులారెడ్డి మాట్లాడుతూ భారతీయ చిత్రకళ ఎంతో గొప్పదని, మొన్నటితరంలో రవివర్మ, నిన్నటితరంలో తెలుగు చిత్రకారుడు బాపు తదితరులు ఎంతో పేరుగాంచారన్నారు. జిల్లాలో కూడా ప్రతిభగల ఎందరో చిక్రకారులు ఉన్నారని, వారి ప్రతిభను ప్రపంచానికి చాటాలని డాక్టర్ మాధవి ఈ ఆర్ట్ గ్యాలరీని ఏర్పాటు చేశారన్నారు. సభ్యులు సుభఖ్ తాహిన్ మాట్లాడుతూ బ్రౌన్ ఊహా చిత్రాన్ని గీసిన మన జిల్లా చిత్రకారుడు మైనంపాటి సుబ్రమణ్యం ప్రపంచానికి అపురూపమైన వరాన్ని ఇచ్చిన చిత్రకారుడయ్యారని కొనియాడారు. సభ్యులు, చిత్రకారుడు రాఘవేంద్రవర్మ మాట్లాడుతూ పది వేల సంవత్సరాల క్రితం నాడే జిల్లాలో చిత్రకళ విరాజిల్లిందని చింతకుంట చిత్రాలు చెబుతున్నాయన్నారు. అనంతరం నిర్వాహకులు ఆర్ట్ గ్యాలరీలోని అన్ని విభాగాల చిత్రాలు, వాడే రంగులు, వేసే పద్దతులు తదితరాలను విద్యార్థులకు వివరించారు. తర్వాతి విభాగంలో నాగరాజుపేటలోని మున్సిపల్ హైస్కూలులో సుగవాసి గంగాధర్, మంజులారెడ్డి, తాహిన్, సుబ్బారెడ్డి తదితరుల ఆధ్వర్యంలో జిల్లా వారసత్వ సంపద గురించి వివరించి 30 మంది బాల బాలికలతో హెరిటేజ్ క్లబ్‌ను ఏర్పాటు చేశారు.

# ప్రభుత్వం చేపట్టిన సర్వేలో ప్రతి ఒక్కరూ సహకరించండి

### టిడిపి సీనియర్ నాయకుడు మంచూరు సూర్యనారాయణ రెడ్డి



బద్వేల్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం నిర్వహిస్తున్న సర్వే కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం పరిధి లోని గ్రామ పంచాయతీలలో అధికారులు ఇంటింటి సర్వేలో భాగంగా గ్రామ పంచాయతీపరిధిలోని ప్రజలు సర్వేకు వచ్చినప్పుడు మీకు సంబంధించిన ఎన్సిపిఐ రిజిస్ట్రేషన్, వ్యక్తిగత మరుగుదొడ్ల సర్వే, హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్ లో ప్రతి కుటుంబ సభ్యులు పాల్గొనాలని బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో ఆయన సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రభుత్వ పరమైన సంక్షేమ కార్యక్రమాలు కానీ, ప్రభుత్వ ప్రయోజనాలు కానీ పొందాలంటే ప్రతి ఒక్కరూ సర్వేలో పాల్గొని కుటుంబ వివరాలు తెలియజేయాలన్నారు. మీ చుట్టూ పక్క వారు ఎవరైనా ఉపాధి నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లే వారికి సమాచారం అందించి కుటుంబంలో ఎవరో ఒక వ్యక్తి వచ్చి సర్వేలో పాల్గొనే విధంగా సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలు తెలపకపోతే ప్రభుత్వ ప్రయోజనాలు వారికి వర్తించవన్నారు. కాబట్టి అందరూ సర్వేలో పాల్గొనాలని . మీకు సంబంధించిన బ్యాంక్ ఆ కౌంట్ కు ఫోన్ నెంబర్ లింకు చేసుకోవాలన్నారు. అలా లింకు గాని వారు సంబంధితబ్యాంకు గాని పోస్ట్ ఆఫీస్ గానీ సంప్రదించి లింకుచేసుకోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు సంబంధించిన నగదు వారికి జమ కాదాన్నిమంచూరు సూర్య నారాయణ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు తెలిపారు.

# ఎర్రచందనం కేసులో ముద్దాయికి 5సంవత్సరాల జైలుశిక్ష ..!

### 6లక్షల జరిమాన.




బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేల్ రేంజ్ లోతువంక బీటుపరిధిలోని ఎర్రచందనం అక్రమ రవాణా కేసుకి సంబంధించి ఓఆర్‌నెం.91/2018-19, ఆర్ఎస్ఎస్ఎస్‌సి నెం.392/2022 ఎ ర్రచందనం కేసులో వైఎస్ఆర్ జిల్లా సిద్దవటం మండలం, వెంకటాయపల్లి గ్రామంచెందిన యాటగిరి వీర బాస్కర్, అనే నిందితుడికి తిరుపతి రెడ్ శాండిల్ స్మగ్లర్ కోర్టు నందు హాజరు పరచగా మెజిస్ట్రేట్ యు/ఎస్ U/S 235(2) సిఆర్‌పిఎస్ సెన్‌టెన్స్‌డ్ ఆర్.ఐ. ప్రాకారం సంవ్సతరాలు 5 జైలు శిక్ష ఆరు లక్షలు జరిమాన విదిస్తు తీర్పును వెల్లడించారు. డబ్బులు సంపాదించాలని అత్యాశలకు పోయియర్రచందనం స్మగ్లింగ్ చేయవద్దని . స్మగ్లింగ్ చేయడం వల్ల శిక్షలపై అవగాహన లేక విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని బద్వేల్ ఫారెస్ట్ రేంజర్ నయుయ్ అలీ ఈ సందర్భంగా తెలిపారు.

# కౌన్సిలర్ కోడి రమణ అయ్యప్ప లకు భిక్ష ఏర్పాటు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి శివాలయంలో అయ్యప్ప భక్తులకు 21 వ వార్డు కౌన్సిలర్ కోడి రమణ అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేయడం జరిగింది .ఈ కార్యక్రమాల్లో ముందుగా శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో కౌన్సిలర్ కోడి రమణ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకుని అనంతరం వారు ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వాములకు బిక్ష కార్యక్రమాన్ని వారి చేతులమీదుగా అయ్యప్ప స్వాములకు వడ్డించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్తీక మాసంలో అయ్యప్ప మాల ధరించిన భక్తులకు ఒక పూట బిక్ష ఏర్పాటు చేయడం చాలా సంతోషాన్ని కలిగిస్తోందని, ఈ అవకాశాన్ని కల్పించిన అయ్యప్ప స్వామి ప్రతి ఒక్కరిని ఆశీర్వదించాలని కోరుకోవడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు గురుస్వాములు ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# సభ్యత్వం నమోదుతో ఐదు లక్షల ప్రమాద బీమ

### టిడిపి నాయకులు దాది రామయ్య



కమలాపురం,మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న వ్యక్తి కుటుంబానికి 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉంటుందని మండలం లోని పుట్టంపల్లి ఎస్టీ కాలనీ నందు, దాది రామయ్య, మల్లికా చందు తెలిపారు . దాది రామయ్య . మల్లికా చందు ఆధ్వర్యంలో సభ్యత్వాలు చేయడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదును ప్రారంభించామన్నారు. ప్రతి కార్యకర్త తప్పనిసరిగా సభ్యత నమోదు కార్యక్రమంలో పాల్గొని వారితో పాటు ప్రజలు కూడా సభ్యత్వం తీసుకునే విధంగా కృషి చేయాలన్నారు సభ్యత్వ నమోదు చేయించుకున్న వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి 5 లక్షల రూపాయల భీమాను టిడిపి చెల్లిస్తుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు చేయించుకోవాలని వారు కోరారు సభ్యత్వ నమోదు .ఈ కార్యక్రమంలో ఐటీడీపి టీం సభ్యులు బాబా ఫకృద్దీన్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాలు ఎంతో ఉపయోగకరం

### నిర్వాహకులు జిల్లా సత్యనారాయణ



కడప కల్చరల్ మేజర్ న్యూస్: చేనేత వస్త్రాలు వాడకం ఎంతో ఉపయోగకరమని చేనేత కార్మికుడు జిల్లా సత్యనారాయణ అన్నారు గత 10 రోజులు నగరం లోని ఒన్ టౌన్ వద్ద ఉన్న కళాక్షేత్రంలో వివిధ జిల్లాలు, రాష్ట్రాలనుంచి వచ్చిన చేనేత కార్మికులు ఇక్కడ స్టాల్స్ ఏర్పాటు చేశారని చెప్పారు ఇక్కడ అన్ని రకాల పాత్రలు దుస్తులు సరసమైన ధరలకు లభిస్తాయని చెప్పారు వంటకు కావలసిన పదార్థాలు, చెక్కతో తయారు చేసిన వస్తువులు అందుబా టులో ఉన్నాయని చెప్పారు కావున నగర ప్రజలు ఒకసారి సందర్శించి తమకు కావలసిన వస్తువులు కొనుగోలు చేయాలని కోరారు ఇందులో ఇంకా స్టాల్స్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# వైవీయులో తెలుగు తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలి

### వీసీకి మొల్లసాహితీ పీఠం వినతి




కడప వైవీయూ, మేజర్‌న్యూస్: యోగి వేమన యూనివర్సిటీ ప్రాంగణంలో, తెలుగు తల్లి విగ్రహం ఏర్పాటు చేసేందుకు అనుమతినివ్వాలని మహాకవయిత్రి మొల్లసాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు, భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత విద్వాన్ డా. గానుగ పెంట హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి జీవీ మనోజ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. తెలుగు తల్లి విగ్రహాన్ని ఇచ్చేందుకు దాతలు సిద్ధంగా ఉన్నారని కూడా వారు పేర్కొన్నారు. విశ్వవిద్యాలయంలో శుక్రవారం వైస్ ఛాన్సర్ ఆచార్య కృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పద్మలకు వినతి పత్రంతోపాటు, తన రచనలను హనుమంతరావు అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీలో తెలుగు భాష అమలుకు ప్రాధాన్య త నివ్వాలని , అలాగే మహాకవ యిత్రి మొల్లపై సాహితీ కార్యక్ర మాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. మొల్ల సాహితీ పీఠం పక్షాన, వీసీ ఆచార్య కె.. కృష్ణారె డ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇందుకు వైస్ ఛాన్సిలర్ కృష్ణారెడ్డి స్పందిస్తూ, యూనివర్సిటీ పక్షాన తన సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చంద్రగిరి రెడ్డయ్య, మొల్ల సాహితీ పీఠం కార్యవర్గ సభ్యుడు షేక్ జియావుల్ల పాల్గొన్నారు.

# ఇళ్ళ స్థలాల లబ్ధిదారుల జాబితా రూపొందించాలి

### టిడ్కో ఇళ్ళను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలి - సిపిఐ జిల్లా, నగర కార్యదర్శులు గాలి చంద్ర, యన్ వెంకట శివ

కడప సిటి, మేజర్‌న్యూస్: అధికారంలోకి వచ్చి ఆర్నెల్లు అవుతున్నప్పటికీ ముఖ్య మంత్రి చంద్రబాబు ప్రభుత్వం పట్టణాలల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు అర్హుల జాబితా రూపొందించే ప్రక్రియను వెంటనే చేపట్టాలని, టీడ్కో ఇళ్ళను పరిపూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని సిపిఐ జిల్లా, నగర కార్యదర్శులు గాలి చంద్ర,యన్. వెంకట శివ లు డిమాండ్ చేశారు. శుక్రవారం కడప నగరంలోని 2, 49 డివిజన్‌ల సచివాలయంల వద్ద సిపిఐ నేతృత్వంలో ఇళ్ల స్థలాల దరఖాస్తుదారు లతో కలసి నిరసన చేపట్టి సచివాల య అడ్మిన్ కార్యదర్శులకు అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో సెంటు చొప్పున ఇళ్లస్థలాల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆయా ఇళ్లస్థలాలు చాలా చోట్ల పట్టణాలకు సుదూ రంగా నివాసయోగ్యంకాని ప్రాంతా లలో కేటాయించడం జరిగింద న్నారు. అందులో చాలామంది పేదలకు ఇప్పటివరకు ఇళ్లస్థలాలు చూపలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే 1 సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని సిపిఐ ఆనాడే వైసిపి ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతరు చేయకుండా నాటి ప్రభుత్వం మొండిగా ముందు కెళ్లిందన్నారు.

ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం రూ.1,80,000/-లు మాత్రమే ప్రకటిం చారని. ఆ ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తిచేయలేమని చాలా మంది ఇంటి నిర్మాణం చేపట్టలేదన్నారు. వైసిపి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాలు, పట్టాలు నిరుప యోగంగా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి కార్యదర్శి కె సి బాదుల్లా, నగర కార్యవర్గ సభ్యులు సావంత్ సుధాకర్, చెంచయ్య నాగరాజు, భరత్, సోమారపు సుబ్బరాయుడు, శంకర్ నాయక్, బ్రహ్మం, మల్లికార్జున, భాగ్యలక్ష్మి, మధు, నర్సమ్మ, చంద్ర మోహన్,ఎల్లారెడ్డి, లక్ష్మీదేవి, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.